సంపుటం 11 సంచిక 335 100974 స్థాపితం 1925 రిజిస్టరు నంబరు 45

గోలకొండపత్రిక

18—12—1958 హైదరాబాద్ గురువారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

4 పేజీలు 7 నయా పైసలు

FENNER INDIA BELTING
PYRAMID
Authorised Stockists:
CHANDULAL T. PARIKH (P.) LTD.
NIZAMABAD • SECUNDERABAD • WARANGAL
Tele. 113 6388 106

ప్రారంభోత్సవాలకై ప్రత్యేకమంత్రి!

హైదరాబాద్, డిసెంబరు 17

ప్రారంభోత్సవాలకు ఆవిష్కరణలకు ప్రత్యేకంగా ఒక మంత్రిని ఏర్పాటుచేస్తే బాగుంటుందని నేడు రాష్ట్ర శాసనసభలో శ్రీమతి ఆరుట్ల కమలాదేవి (కమ్యూ) ఒక సూచన చేశారు-

మంత్రులు తరచుగా రాజధానిలో ఉండకుండాపర్యటనల చేస్తుంటారు- ఆ పర్యటనలో వీరు నిర్వహించే ప్రధానమైన పనులు ప్రారంభోత్సవాలు ఆవిష్కరణలు మాత్రమే- వీరిని కలియుటకు రాజధానికి వచ్చే శాసన సభ్యులు తదితరులు వారాల తరబడి వేచిఉండవలసి రావడం అసౌకర్యంకల్గడం జర్గుచున్నందున ప్రత్యేకంగా ఈ కార్యక్రమాలకు ఒక మంత్రి ఉంటే బాగుంటుందని 1958-59 సప్లిమెంటరీ డిమాండ్లపై తాము ప్రతిపాదించిన కోత తీర్మానంపై ప్రసంగిస్తూ సూచన చేశారు-

నేడే రేపో ఏకమొత్తి సిఫారసులపై ప్రభుత్వనిర్ణయాల వెల్లడి

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు:

ప్రాథమికోపాధ్యాయులకు భీమా సౌకర్యాల కల్పన

ప్రభుత్వం ఆలోచిస్తున్నదట: శాసనమండలి సభ్యులు అందజేసిన మెమోరాండంపై నిర్ణయాల వివరణ

హైదరాబాద్, డిసెం 17

ప్రాథమికోపాధ్యాయులకు భీమా సౌకర్యాలు కల్పించే అంశము, టీచర్లుగా పనిచేస్తున్న అండర్-గ్రేజుయేట్లు గ్రాడ్యుయేట్లకు హైదరాబాద్‌లో బి-యెడ్ కోర్సు సాయం తరగతులు ఏర్పరిచే అంశము, ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలో తక్కువ శాతం ఉత్తీర్ణతకు సంబంధించిన లోపాలను తొలగించే అంశము ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు నేడు విద్యా మంత్రి శ్రీ పట్టాభి రామారావు చెప్పారు.

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలసమయంలో శ్రీ శాశిరెడ్డి ప్రశ్నకు జవాబిస్తూ విద్యా మంత్రి పైవిషయం చెప్పారు. నేడు విద్యా మంత్రి పలువురు సభ్యులు టీచర్ల సమస్యలను గురించి అడిగిన అనేక ప్రశ్నలకు జవాబిచ్చారు.

శ్రీ వెంకటసుబ్బయ్య ప్రశ్న శాయన ఐదుగురు శాసనమండలి సభ్యులు [ఉపాధ్యాయ నియోజక వర్గంనుండి గెల్చినవారు] టీచర్ల కష్ట నష్టాలను గురించి మెమోరాండంఅందజేశారనీ; హైదరాబాద్ పే స్కేళ్ళలో వెనుకటి నుండి అమలుజరిగేటట్లు తక్షణం ప్రమోషన్లు జరగాల్సి ఉన్నవారి విషయం మంజూరైందనీ తెలంగాణ వారినే నాన్ గెజిటెడ్ మరియు రెండో తరగతి గెజిటెడ్ ఆఫీసర్ల ఖాళీలలోకి ప్రమోట్ చేయాలన్న విషయం ఇంకా పరిశీలనలో ఉందనీ విద్యా మంత్రి వెల్లడించారు- ఒక్క ప్రమోషన్ వరకూ శాక రావలసిన గ్రేడు తమకు వచ్చేవరకు రక్షణ కల్పించాలన్న టీచర్ల కోర్కెలను గ్రీవెన్సెస్ కమిటీ తోసిపుచ్చినదనీ, ఆంధ్ర తెలంగాణ టీచర్లసర్వీసుల సమీకరణం తద్వారా లభించే సామాన్య గ్రేడేషన్ సంయుక్త సీనియార్టీ వ్యవహారవిషయంలో టీచర్లు ఒప్పుకోక ఇప్పటి మాదిరే ఉంచాలనివెలిబుచ్చిన కోర్కె-పరిశీలించబడుతున్నదనికూడా విద్యా మంత్రి తెలియజరిచారు-

ఏ ప్రమోషన్‌కుగాని ఆఫీషియేటింగ్‌గా మూడేళ్ళు సర్వీసులో ఉండాలన్న నిబంధనను తొలగించాలనీ 1-11-56 కు పూర్వం స్పష్టంగా ఖాళీగాఉన్న ఉద్యోగాలలో నియమింపబడినవారికి ప్రమోషన్ అర్హత ఉండాలనీ చేయబడిన సూచనలు కూడా ఆమోదింపబడినట్లు విద్యా మంత్రి శ్రీ పట్టాభి రామారావు చెప్పారు-

శాసన మండలి సభ్యులైదుగురు అందజేసిన మెమోరాండంలోని ఇతరాంశాలను గురించి ప్రస్తావించి శ్రీ పట్టాభి రామారావు ఖాళీలలో సగం ముల్కీ సర్టిఫికెట్లున్న వారిని నేరుగా నియమించడంద్వారాను మిగిలినసగం హైదరాబాద్ విద్యా సర్వీసు నిబంధనల ప్రకారం అర్హులై తెలంగాణలో పనిచేస్తున్న వారికి ప్రమోషన్లుఇవ్వడం ద్వారాను పూర్తి చేయబడుతాయని వివరించారు- శిక్షణ పొందక ఇతర అర్హతలు గలిగిన అభ్యర్థులు ఉంటే ఐదేళ్లలో శిక్షణపొందేట్లు నిబంధనతో తాత్కాలిక ప్రాతిపదికమీద నియమింపబడుతారు- రు. 30-42న్నర గ్రేడులో పనిచేస్తున్న మెట్రిక్యులేట్లకు ఆ గ్రేడులోని అధిక మొత్తం ఇస్తారు-జీతాలు, ఇంక్రిమెంట్లు ప్రయాణ భత్యాలు మున్నగునవి రావలసి ఉన్నవారికి వెంటనే ఇచివేసేందుకు విద్యా శాఖ డైరెక్టరు ఆదేశాలు పంపబడ్డాయనీ ప్రతి నెలా సరిగా ఒకటవ తేదీనాటికి జీతాలంటే ఏర్పాటు విషయం ఆలోచనలో ఉందనీ విద్యా మంత్రి విపులపరిచారు-

మరోప్రశ్నకాయన జవాబిస్తూ రెండోఏడాది బేసిక్ ట్రెయినీలకు వెనుకటినుండి పూర్తి డి.ఏ., ఇతరఅలవెన్సులు ఇవ్వాలన్న కోర్కె నిరాకరింపబడినట్లు, ప్రాంతీయ భాషలో ఉత్తీర్ణతకు గడువు 1959 ఏప్రిల్ 30 వరకు పొడిగింపబడినట్లు గూడా చెప్పారు.

ఆంగ్లో ఇండియన్ పాఠశాలలు

శ్రీ కె.టి. ఫెర్నాండెజ్ అడిగిన ఒక స్వల్పవ్యవధి ప్రశ్నకు జవాబిస్తూ విద్యా మంత్రి రాష్ట్రంలో 11 ఆంగ్లో ఇండియన్ పాఠశాలలున్నాయనీ, వాటన్నిటినీ ప్రభుత్వము గుర్తించిందనీ, 1956-57 లో వాటికై రు. 16995లు గ్రాంటు ఇవ్వబడిందనీ, బోర్డింగ్- ఫీ రెమిషన్ గ్రాంటు మాత్రం ఐదు స్కూళ్ళకే యివ్వబడిందనీ తెలిపారు. 1948 లో మంజూరయిన రీతిని అన్ని ఆంగ్లో ఇండియన్ పాఠశాలలకు టీచింగ్ గ్రాంటు, బిల్డింగ్ గ్రాంటు, పరికరాల గ్రాంటు, లోర్డింగ్ గ్రాంటు, 10శాతం కోతతో ఫీ రెమిషన్ గ్రాంటు లభిస్తున్నాయని అన్నారు.

తెలంగాణాలో ఆంగ్లో ఇండియన్ పాఠశాలలు లేవని కూడా మంత్రి చెప్పారు.

హరిజన స్కాలర్ షిప్పులు

హిందూ-క్రిస్టియన్లకు, క్రిస్టియన్ హరిజనులకుమధ్య విద్యా వ్యవహారాల్లో తేడా తొలగింపబడిందనీ హిందూ క్రిస్టియన్లకు మూడో తరగతినుండి క్రిస్టియన్ హరిజనులకు ఐదో తరగతి నుండి స్కాలర్ షిప్పులుఇస్తూ తేడా చూపుతున్నారన్న ఆరోపణ అసత్యమనికూడా విద్యామంత్రి ఖండించారు.

అయితే హిందూ క్రిస్టియన్లకిస్తున్న సౌకర్యాలన్నింటినీ క్రిస్టియన్ హరిజనులకు ప్రభుత్వం కల్పించదలిచిందా అన్న ప్రశ్న శాయన తేలని జవాబిచ్చారు-

గ్రామీణగృహ నిర్మాణం

శ్రీ శాశిరెడ్డి ప్రశ్నకు సహకార గృహనిర్మాణ శాఖల మంత్రి నవాబ్ మెహిదీ నవాజ్‌జంగ్ జవాబిస్తూ

[4వ పేజీ చూడుడు]

పొట్టి శ్రీరాములు జయంతి

న్యూఢిల్లీ, డిసెం 17

ఆంధ్ర రాష్ట్రావిర్భావ తరణకై ఆత్మార్పణ కావించిన స్వర్గీయ పొట్టి శ్రీరాములు ఆరవజయంతి మొన్న ఢిల్లీ ఆంధ్రమహాసభ ఆధ్వర్యాన జరుపబడింది. శ్రీ ఆర్. ఎల్. రెడ్డి [ఎం.పి] అధ్యక్షత వహించారు-

శ్రీ లంకసత్యం, శ్రీ మాకినేని బసవపున్నయ్య, కుమారి మోతే వేదకుమారి ప్రసంగించారు.

హైదరాబాదులో

చిక్కడపల్లిలోని గాంధీ స్మారక జాతి ఉన్నతపాఠశాలవారు మొన్న శ్రీరాములు జయంతి జరిపారు. రాజకీయ బాధితుడు అజంతాఆర్టు థియేటర్సు సభ్యుడునగు శ్రీ ఎన్- రామలింగేశ్వరరావు అధ్యక్షతవహించారు. ఈఉత్సవంతో పాటే సర్దార్ పటేల్ జయంతికూడా జరుపబడింది.

అహ్మదాబాదులో ప్రధాని నెహ్రూ

వినోబాతో చర్చలకు గంగాడ్‌కు ప్రయాణం

అహ్మదాబాద్, డిసెం 17

ఇక్కడికి 30మైళ్ళ దూరంలోగల గంగాడ్‌కు వెళ్ళి ఆచార్య వినోబా భావేను కలుసుకొనే నిమిత్తం ప్రధాని నెహ్రూ విమానంలో నేడు యిక్కడికి వచ్చారు.

రాష్ట్ర స్థానిక స్వపరిపాలనామంత్రి శ్రీ మానిక్ లాల్ షా తదితరులు ఆయనకు విమానాశ్రయంలో స్వాగతమిచ్చారు- శ్రీ నెహ్రూ విమానాశ్రయంనుండినగరంలోనికి వస్తున్నప్పుడు ఆ తరువాత గంగాడ్‌కు వెడుతున్నప్పుడూ దారిపొడుగునా వేలాది ప్రజలుచేరి ఆయనకు ఘనస్వాగతమిచ్చారు.

"మాజీ నేరస్థ జాతులు"అనే మాటకు బదులు విముక్త జాతులని వ్యవహరించాలని భారత ప్రభుత్వం నిశ్చయించింది.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి డిసెంబర్ 20వ తేదీ ఉదయం 11 గంటలకు కారులో నిజామాబాదు వెళ్ళి బోధన్, నిజాంసాగర్ లలో పర్యటించి డిసెంబరు 21 తేదీ రాత్రి 7 గంటలకు హైదరాబాదుకు తిరిగివస్తారు-

రాష్ట్రంలో సాంఘిక ఆర్థిక సర్వే

జరపడానికి రాష్ట్రప్రభుత్వం నిర్ణయించినదని ఆర్థిక మంత్రి వెల్లడి

అసెంబ్లీచే సప్లిమెంటరీ డిమాండ్ల ఆమోదం

హైదరాబాద్, డిసెం 17

పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తుల్ని ఏర్పాటుచేసే బిల్లును సంయుక్త సెలక్టు కమిటీకి నివేదించాలనే రాష్ట్రశాసనసభ నిర్ణయంతో నేడు శాసనమండలి కూడా ఏకీభవించినది.

శ్రీ బల్వంతరాయ్ మెహతా నాయకత్వంలో ఏర్పడిన కమిటీ సిఫార్సుల ప్రాతిపదికగా రూపొందించబడిన ఈ బిల్లు పరిపాలన ప్రజాస్వామ్య వికేంద్రీకరణకు ఉద్దేశిస్తున్నది.

ప్రతిపాదిత పంచాయితీ సమితిలు, జిల్లా పరిషత్తులు బ్లాకు ప్లానింగ్ అభివృద్ధి కమిటీలు,జిల్లాబోర్డుల స్థానాన్ని ఆక్రమిస్తాయి.

జిల్లాపరిషత్తుకు కలక్టరుగాక అనధికార సభ్యుడే అధ్యక్షుడుగా ఎన్నుకోబడాలని చర్చ సందర్భంగా పలువురు సభ్యులు అభ్యర్థించారు. బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్లకు విస్తృత అధికారాల నివ్వరాదనీ వాటిని పంచాయితీ సమితిలకే యివ్వాలనీ వారు పేర్కొన్నారు ఇప్పుడు ప్రతిపాదించబడినట్లు పరోక్ష ఎన్నికలద్వారాగాక ప్రత్యక్ష ఎన్నికలద్వారా సమితులు, పరిషత్తుల్ని ఏర్పాటు చేయాలని ప్రతిపక్ష సభ్యులు అభ్యర్థించారు.

మంత్రి సమాధానం

ప్లానింగ్ మంత్రి శ్రీ వి-బి- రాజు చర్చకు జవాబిస్తూ జిల్లాస్థాయిలో పరిపాలనను వికేంద్రీకరించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని బలపర్చాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదన్నారు. కొన్ని పార్టీలు, ఎన్నికలే ప్రజాస్వామ్యం కాదన్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వం కాంగ్రెసుదా, కమ్యూనిస్టుదా అనేవిషయంతో నేడు ప్రజలకు సంబంధం లేదన్నారు. దారిద్ర్య నిర్మూలనే వారి ముఖ్యసమస్య అదే ప్రజాస్వామ్యానికి సవాలు. ఆర్థిక ప్రజాస్వామ్యానికి రాజకీయ ప్రజాస్వామ్యం ప్రాతిపదిక అన్నారు.

జిల్లాపరిషత్తుకు అనధికార సభ్యుడు అధ్యక్షుడుగా ఎన్నికకావడానికి తనకు అభ్యంతరం లేదనీ, అయితే ఆ సమితులు, పరిషత్తులు జిల్లాబోర్డులు, స్థానిక సంస్థలకువలె ప్రభుత్వానికి పోటీగా ఉండటం ప్రభుత్వ అభిమతం కాదనే అంశాన్ని సభ్యులు గుర్తించాలన్నారు. కలక్టర్ స్థాయినిఅధికంచేసి అభివృద్ధి కార్యకలాపాల్ని విస్తృతం చేయడానికే యీచర్య గైకొనబడిందన్నారు. సమితులు, పరిషత్‌లకు ప్రత్యక్ష ఎన్నికలు జరిపితే ఎట్టిప్రయోజనమూ ఉండదన్నారు. ఈ సంస్థలు ఎట్టి విధానాన్నీ నిర్ణయించలేదు. అట్టి ఎన్నికలవలన స్థానికఎన్నికలలో ఐక్యత లోపిస్తున్నది.

కొత్తసమితులను నెలకొల్పేముందే తెలంగాణలో గ్రామ పంచాయితీలకు ఎన్నికలు జరుగుతాయని మంత్రిహామీ యిచ్చారు.

చర్చావివరాలు

ఈ బిల్లుపై నేడు 24 గురుసభ్యులు ప్రసంగించారు. శ్రీ వై. ఈశ్వర రెడ్డి [కమ్యూ] ప్రత్యక్ష ఎన్నికలు ప్రజాస్వామ్యానికే విరుద్ధమన్నారు. శ్రీ వై ఎస్. రావు (సో) అధికారులకు గాక పరిషత్‌లు, సమితిలకు విస్తృత అధికారాల నివ్వాలన్నారు.

శ్రీ గొట్టిపాటిబ్రహ్మయ్య (కాం) కలక్టర్ పరిషత్‌లో ఎక్స్‌అఫీషియో సభ్యుడుగా కూడ ఉండరాదన్నారు. శ్రీ ఎం. సుబ్బారెడ్డి(కాం) ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికయిన పంచాయితీ సమితులకు తగినన్ని అధికారాలనివ్వడానికి యిచ్ఛగించకుంటే వీటిని ఏర్పరచకుండా బి. డి. ఓ. ల సహాయంతోనే పనిని జరపించవచ్చునన్నారు.

శ్రీ ఆరుట్ల లక్ష్మీనరసింహారెడ్డి, శ్రీ ఎస్. అప్పారావు [కమ్యూ] పరిషత్తులు సమితిలకు ప్రత్యక్ష ఎన్నికలు జరగాలన్నారు, శ్రీపి శ్రీరామమూర్తి [స్వ], రావు అచ్చారావు (కాం)జిల్లా మరియు తాలూకా బోర్డులకున్న అధికారాలైనా ప్రతిపాదితసంస్థలకుండాలన్నారు.

శ్రీ రుద్రరాజు రామలింగరాజు (కాం) పరిషత్తుకు జిల్లా కలక్టరే అధ్యక్షుడుగా ఉండాలనే అంశాన్ని బలపరిచారు.

వాయిదాతీర్మానంతోసివేత

శ్రీ గంగారాం (కమ్యూ) నోటీసు యిచ్చిన వాయిదా తీర్మానానికి నేడు శాసన మండలిలో అధ్యక్షుడు శ్రీ మాడపాటిహనుమంతరావు అనుమతిని నిరాకరించారు. ఈతీర్మానం ఏఅంశం మీదోకూడ అధ్యక్షుడువెల్లడించలేదు. సభ్యుడు ఆ అంశాన్ని సప్లిమెంటరీ డిమాండ్ల చర్చలో గాని, ఆపోప్రిడేషన్ బిల్లుపై జరిగే చర్చలో గాని ప్రస్తావించవచ్చుననిఅధ్యక్షుడుసూచించారు.

శ్రీ రహింతుల్లా (కాం) 1955 లో మంజూరైన ఎలక్ట్రిసిటీ పథకాలను కడప జిల్లాలో యింకా అమలు జరుపలేదన్నారు. శ్రీ కె. వెంకటరెడ్డి(కాం) వ్యవసాయోత్పత్తిని అధికం చేయడానికి మైనర్ ఇరిగేషన్‌ను అభివృద్ధి చేయాలన్నారు. [పి టి. ఐ]

కేరళకు 15వేల టన్నుల బియ్యం

సరఫరాకు ఆంధ్ర మిల్లర్ల ఒప్పందం

హైదరాబాద్, డిసెంబరు 17

ఆంధ్ర మిల్లర్లు కేరళకు ఈ నెలలో 15 వేల టన్నుల బియ్యాన్ని విక్రయించుటకు అంగీకరించారు. జనవరి 15 లోగా ఈ 15 వేల టన్నుల బియ్యము కేరళకు చేరవేయబడగలదు

ధర రెండు మణుగుల బస్తా ఒక్కంటికి ముప్పది ఏడు రూపాయల ఎబది నయాపైసలు. కేరళఆహారమంత్రి కె ని జార్జి ఆంధ్ర మిల్లర్ల మధ్య నేటి ఉదయం జరిగిన సమావేశంలో ఈ ఒప్పందం కుదిరినది. శ్రీ జార్జి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మంత్రి పి. తిమ్మారెడ్డితోకూలుత సంప్రదింపుల జరిపారు. ఈరోజే తమ రాష్ట్రానికి వీరు వెళ్ళిపోయారు.

కేరళకు సరఫరాచేయ అంగీకరింపబడిన ఈ 15 వేల టన్నుల బియ్యము కాక రెండు మణుగుల బస్తా బియ్యం ఒక్కంటికి రు. 40 నుండి రు. 42 వొప్పున 10 వేలటన్నుల బియ్యాన్ని ఆరాష్ట్రానికి సరఫరాచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంతో ఈ వరకే ఒప్పందం కలదు.

కేరళ ప్రభుత్వం కొనే ఈ బియ్యం ఆ రాష్ట్రంలోని సరస ధాన్యపు దుకాణాలకుఇవ్వబడగలవని ఈదుకాణాలు క్రిస్టమస్ పండుగలో తెరువబడుచున్నవని బియ్యంపై సబ్సిడిఇచ్చుటకు కేరళ ప్రభుత్వం తన బడ్జెటులో ఒక కోటి రూపాయల కేటాయించి ఉంచినదని పత్రికా ప్రతినిధులకు శ్రీ జార్జి వివరించారు.

అమానుష కృత్యం

జోర్హాట్, డిసెంబర్ 17

ఇక్కడికి సమీపంలోగల ఒక గ్రామానికి చెందిన రైతు గత సోమవారం నిండు గర్భిణిగా ఉన్న భార్యను ముగ్గురు కూతుళ్ళను ఇద్దరు కొడుకులకు చంపాడు. ఆ గ్రామంపేరు మజులనుర్ కాటియాగామ్. రైతుపేరు తనకేశ్వర్ బోరా. తన కుటుంబాన్ని గొడ్డలితో నిశ్శేషం చేసిన తర్వాత తనకుతానై పోలీసుల వశమైనాడు. వరదల వల్ల తనపంట చేను నాశనమైనదని దారిద్ర్యంవల్ల ఇంటిని మరమ్మతు చేయించుకొన లేకపోతున్నానని రోగిష్ఠులయిన పిల్లలకు మందులు లేవని ఈ దారిద్ర్య బాధవల్లనే ఇట్టి అమానుష చర్యకు పూనుకొన్నానని పోలీసులకు తెలుపుకొన్నాడు బోరా. ఈ తను మేజిస్ట్రేటుచే జైలు కస్టడీలో ఉంచబడినాడు.

మావ్ నిర్ణయం

హాంకాంగ్, డిసెం 17

చైనీస్ కమ్యూనిస్టుపార్టీ మావ్ సేటుంగ్ చైనా ప్రజారిపబ్లిక్ అధ్యక్ష స్థానానికి వచ్చేతడవ నిలబడకుండుటకు తీసుకొన్న నిర్ణయాన్ని ఆమోదించినది. మావ్ సేటుంగ్ గత ఎనమిది సంవత్సరాలుగా చైనా రిపబ్లిక్ అధ్యక్షులుగా ఉన్నారు.

తెలంగాణా గ్రామాధికారులకు ప్రయాణ, కరువుభత్యాలు

బియ్యం సేకరణ ధరపై రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థన

కేంద్రం నిరాకరించుటకుగల కారణం

కొత్తఢిల్లీ, డిసెం 17

ఆంధ్ర డెల్టా జిల్లాలలో బియ్యం గరిష్ఠ కంట్రోలు ధరకు పెంచుటకు ఆంధ్ర వ్యాపారస్తులు దక్షిణ ఆహార మండలపు ఆవలి ప్రాంతాలకు నాణ్యమైన బియ్యపు రకాల ఎగుమతికి అనుమతించవలసినదిగా చేయబడిన అభ్యర్థన ఆమండలంలో బియ్యపు ధరను తగు స్థాయిలో ఉంచుటకుగాను అంగీకరింప వీలుకాదని నేడు లోకసభలో కేంద్ర ఆహార మంత్రి ప్రకటించారు.

టి-సి-ఎన్-మీనన్ తదితరులు వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ పై విధంగా సూచించారు. ఎ-కె-గోపాలన్:- ప్రభుత్వం ఇతర కాలాలలో ధాన్యాన్ని కొనేబదులు రైతులనుండి పంట కోతసమయంలోనే ఎందుకు కొనరాదు?

జైన్:- ధాన్యసేకరణ విధానం గూర్చి ఇంతవరకు ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధులతో చర్చించలేదు సభ్యుని సూచన పరిశీలించబడగలదు.

వాసుదేవన్ నాయర్:- ఇప్పటికి దక్షిణ ఆహార మండలంనుండి ఇతర ప్రాంతాలకు బియ్యం దొంగచాటు రవాణా అధికంగా జరుగుచున్నది. ప్రభుత్వం ఈ విషయమై ఎట్టి చర్య తీసుకొంటున్నది.

జైన్:- ఇంతకు క్రితం ఇట్టి సమాచారం అందగా ప్రభుత్వం తగు కట్టుదిట్టాల చేసినది. దక్షిణ ఆహారమండల వ్యవసాయమంత్రులు ప్రతీ మారు సమావేశమైనప్పుడు సరిహద్దులో ఐదు మైళ్ళ మేరకు ధాన్యం రవాణాను నిరోధించుటకు తగు ఏర్పాట్లు చేశారు.

ఆంధ్రప్రదేశ్ మంత్రిమండలి సమావేశ నిర్ణయం

హైదరాబాద్, డిసెంబరు 17

రాష్ట్ర ప్రభుత్వపు నాన్‌గజిటెడ్ మరియు ఇతర కొద్ది వేతనం గల ఉద్యోగుల స్కేళ్ల విచారణకై నియమించబడిన పే కమిటీ సిఫారసులమీద ఒకటి రెండు రోజుల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన నిర్ణయాన్ని ప్రకటించగలదు.

నేడు మంత్రిమండలి సమావేశమై ఈకమిటీ సిఫారసుల పరిశీలించినది. వీనిపై తీసుకొన్న నిర్ణయాలు రాష్ట్రశాసనసభలో వెల్లడింపబడగలవని భావింపబడుచున్నది.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డి ఎన్-జి-ఓ-ల ప్రతినిధులు వారి డిమాండ్లపై ప్రభుత్వం సర్వదా సానుభూతిని కలిగి ఉన్నదని పేకమిటీ తన నిర్ణయాల రూపొందించుటలో వాని వల్ల ప్రభుత్వంపై కలుగు ఆర్థికభారం దృష్ట్యా కొంత సమయాన్ని తీసుకొనవలసి వచ్చినదని వివరించారు. ప్రభుత్వం ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన పని చేసిన ఈ కమిటీ సిఫారసులపై తగు నిర్ణయాల తీసుకొన్నదని ఈ సందర్భంగా జరిగే వేతనాల హెచ్చింపువల్ల ఏర్పడనున్న పరిస్థితుల ప్రభుత్వం ఎదుర్కొనగలదని స్పష్టీకరించారు.

రాష్ట్ర మంత్రిమండలి నేడు రెండు గంటలసేపు సమావేశమైనది.

తెలంగాణా గ్రామాధికారులు

ప్రస్తుతం ఆంధ్ర ప్రాంతంలో అమలులో ఉన్నరీతిగా తెలంగాణా ప్రాంతపు గ్రామాధికారులకుగూడా కరువు భత్యాన్ని తోలు వారీ అలవెన్సును ఇచ్చుటకు రాష్ట్ర మంత్రిమండలి నిర్ణయించినది. 1959 జనవరి మొదటి తేదీ నుండి అమలులోనికి రాబోవు ఈ నిర్ణయంవల్ల తెలంగాణాలోని ముప్పది వేల గ్రామాధికారులకు లాభం చేకూరగలదు.

.....

శాసనసభ్యుల వేతనాల పరిశీలన

హైదరాబాద్, డిసెంబర్ 17

రాష్ట్ర శాసనసభ్యుల వేతనాలు అలవెన్సుల హెచ్చింపు సమస్యను పరిశీలించుటకు ఆర్థిక మంత్రి కె. బ్రహ్మానంద రెడ్డి అధ్యక్షతన ప్రభుత్వము 12గురు సభ్యులతో ఒకకమిటిని వేసినది.

1959 మార్చి అంతంలోగా నివేదికను అందించవలసినదిగా ఈ కమిటి కోరబడినది- ఈ కమిటిలో ఆర్థిక మంత్రి కాక పి- రంగారెడ్డి పల్లంరాజు పి. సుందరయ్య ఆర్- బి- రామకృష్ణరాజు, పి- నరసింగరావు వావిలాల గోపాల కృష్ణయ్య ఇ- చిన్నప్ప, రుక్మిణీ దేవి, ఖుర్షీద్ మొహియొద్దీన్, డి- లక్ష్మీబాయమ్మ, జి-రంగారావు నాయుడు, ప్రభుత్వ ఎలక్షన్ శాఖ అసిస్టెంట్ సెక్రెటరీ ఈ కమిటి కార్యదర్శి-

.....

ఆంధ్రప్రదేశ్ సెక్రెటేరియట్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేటి సాయంత్రం 6 గంటలకు స్థానిక స్వపరిపాలనా మంత్రి శ్రీ డి. సంజీవయ్య అధ్యక్షతన కవి సమ్మేళనం సెక్రెటేరియట్ ఆవరణలో జరుగగలదు. ఇందు జంట నగరాల ప్రముఖ హిందీ, తెలుగు, ఉర్దూ కవులు పాల్గొంటారు.

న్యూస్ ప్రింట్ ఫ్యాక్టరీ

హైదరాబాదు, డిసెం 17

నిజామాబాద్ జిల్లాలో బోధన్ వద్ద న్యూస్ ప్రింట్ ఫ్యాక్టరీ నిర్మాణానికి కావలసిన యంత్ర సామగ్రికై భారత ప్రభుత్వము కొన్ని విదేశాలతో సంప్రదిస్తున్నదని నేడు శాసన మండలి ప్రశ్నోత్తరాల సమయంలో ఆంధ్ర ముఖ్య మంత్రి వెల్లడి చేశారు.

డి.వి సుబ్బశాస్త్రి (స్వ) వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ బోధన్ వద్ద న్యూస్‌ప్రింట్ ఫ్యాక్టరీ త్వరలో స్థాపింపబడేదుకు రాష్ట్ర ప్రభుత్వం తన శక్తికొద్ది ప్రయత్నిస్తున్నదన్నారు. ఈ ఫ్యాక్టరీస్థాపనకు అయిదారు కోట్ల రూపాయలు కావాలి. ఇది పబ్లిక్ విభాగంలో ఏర్పరచబడినా దీనిలో కొంత పెట్టుబడి నిజాంసుగర్ ఫ్యాక్టరీదికూడా ఉండగలదు అని వివరించారు ముఖ్య మంత్రి.

కృష్ణాజిల్లాలోఎస్సారవాణా జాతీయీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన రూలింగ్ కృష్ణా ప్రభుత్వం తీసుకొనబోయే ముందు చర్చను గూర్చి ఇదే సభ్యుడు వేసిన ప్రశ్నకు సమాధానానికై మరికొంతకాలం వేచి ఉండాలన్నారు.

కేంద్ర రైల్వేల మంత్రి తుమర్య జరిపిన రాష్ట్రాల ముఖ్య మంత్రుల సమావేశంలో ఘాట్ ఆంధ్రప్రదేశ్‌కు వర్తించే మిడిల్ తుప్పు రైల్వే జోన్ నిర్మాణానికై ఒక ప్రతిపాదన చేయబడినదని విజయవాడ గుడివాడలాంటి సెక్షన్లపై మిక్స్‌డ్ గేజ్‌ల ప్రవేశపెట్టాలని గూడా సూచింపబడినదని మరోప్రశ్నకు సమాధాన మిచ్చారు.

బియ్యం, వడ్లధరలస్థాయి

పాట్నా, డిసెం 17

బియ్యం మరియు వడ్ల ధరలు రైతులకు నష్టకరమైన విధంగా అతిగా పడిపోకుండా ధరల స్థాయిని పరిపోషించేందుకు బిహార్ ప్రభుత్వం నిర్ణయించినది.

నిన్న మంత్రి మండలి సమావేశములో ఈ అంశం చర్చింపబడినది. కేంద్రం బిహార్ రాష్ట్రంలో మూడు లక్షల టన్నుల బియ్యాన్ని మరియు వడ్లను సేకరించుటకు ఆదేశమిచ్చినది. బిహారు ప్రభుత్వం మిల్లర్ల నుండి ఒక లక్షటన్నుల బియ్యాన్ని గ్రామ పంచాయతీలు గ్రామీణ సహకార సంఘాల ద్వారా రెండు లక్షల టన్నుల వడ్లను సేకరించదలచినది. బియ్యం మణుగురు. 18 చొప్పునను వడ్లు మణుం రు. 9 చొప్పునను ప్రభుత్వం కొనదలుస్తున్నది

ఉక్కు, ఇటుకలు, కలపలేకుండాగృహనిర్మాణం

పెకింగ్, డిసెం 17

ఉక్కు, ఇటుకలు, కలపలేకుండా మూడంతస్థులభవనం ఒకటి హార్బిన్ (చైనా)లో నిర్మింపబడింది. ఆ భవనం లోపలివిస్తీర్ణం 1,100 చదరపుమీటర్లు. ఈ భవనం యొక్క గచ్చు, దూలాలు, స్తంభాలు, మెట్లు మొదలైనవన్నీ గాజు 'పీచు', వెదురు బొంగుల పీచుకలపి తయారుచేసిన ఖండకల (ప్రిఫాబ్రికేటెడ్ బ్లాక్స్)తోనిర్మింపబడ్డాయి తలుపులు కిటికీలు పార్టు బోర్డుతోతయారు చేయబడ్డాయి.

ఇటువంటి భవనాన్ని నిర్మించడానికి మామూలు పరిస్థితులలో ఒక వారంకంటే యెక్కువ పట్టదు. నాణ్యం విషయంలో యీ భవనం మామూలుగా నిర్మింపబడినభవనాలకు యేమాత్రం తీసిపోదు. అగ్ని ప్రమాదాలకు అతీతంగా ఉంటుంది. దీనివల్ల నిర్మాణానికయ్యే ఖర్చుల్లో 30 శాతం తగ్గుతున్నది.

పంజాబీ వారికి ప్రత్యేక రాష్ట్రం

ఏర్పాటు చేయక పోవడానికి సిక్కులపై విశ్వాసం లేకపోవడమే కారణమని తారాసింగ్

న్యూఢిల్లీ, డిసెం 17

ప్రభుత్వం పంజాబీ మాట్లాడేవారికి ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేయక పోవడానికి కారణం వారికి సిక్కులంటే ఉన్న అవిశ్వాసమేనని అకాలీ నాయకుడు మాస్టర్ తారాసింగ్ నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో అన్నారు.

పంజాబీ రాష్ట్రం ఏర్పాటు చేయాలనే అభ్యర్థనను తరచు కేంద్ర ప్రభుత్వం త్రోసివేస్తున్నందుకు ఆయన తీవ్రంగా విమర్శించారు.

PHONE No: 4987
కొత్త రకముల వస్త్రముల కొరకు
నీలకంఠం సర్సింలు
సుల్తాన్‌బజార్, హైదరాబాద్, ఆ.ప్ర.
N. NARSIMLU CLOTH MERCHANT
SULTANGAZAR, HYDERABAD, A.P.
T. KESHAV, J.

పదిలక్షల మందికి జీవనోపాధిగ ఉన్న సైకిల్ రిక్షా పరిశ్రమ

హైదరాబాద్, డిసెం 17

ఆంధ్రప్రదేశ్ సైకిల్ రిక్షా యజమానుల సంఘ కార్యవర్గ సభ్యుడు శ్రీ కోటగిరి వీరయ్య (తెనాలి) ఇలా వ్రాస్తున్నారు.

ఆంధ్ర ప్రదేశ్‌లో 78,804 సైకిల్ రిక్షాలున్నాయి. 24,096 ఓనర్లు 1,26,204 మంది డ్రయివర్లు 8,944 మంది మెకానిక్సు ఉన్నారు. దర్జి పని వారు పెయింటర్సు కార్పెంటర్సు, కమ్మరం మొదలైనవారు 10,000 మంది వెరసి మొత్తం పదిలక్షల పదివేల బీద మధ్య తరగతి కుటుంబాలకు నిత్య జీవనాధారమైన ఒక లక్షం పరిశ్రమగా సైకిల్ రిక్షా పరిశ్రమ రూపొందినది.

ఆంధ్రప్రదేశ్‌లోగల ప్రయివేటు పరిశ్రమల్లో ప్రభుత్వ పరిశ్రమల్లో పని చేయు కార్మికుల సంఖ్య కంటె యీ రిక్షా పరిశ్రమలోని కార్మికుల సంఖ్య ఏమాత్రము తగ్గదు.

వృత్తులు పోయిన మాజీ కల్లుగీత పనివారు మాజీ నేరస్త జాతులకు చెందిన ఎరుకలయానాదిసుగాలీలు, ముఖ్యముగా వ్యవసాయకూలీలు ఇందున్నారు. వీరిపై పోలీసువారు అన్‌లైసెన్సు కేసులు బనాయించటం లైసెన్సులు లేని డ్రయివర్లకు అద్దెకిచ్చారని ఓనర్ల మీద కేసులు బనాయించి అధిక జరిమానాలు విధించుచున్నారు- జరిమానాలు చెల్లించుతూ, వారివారి జీవనోపాధికై రిక్షాలు నడుపుతున్నారు.

రిక్షాలు పూర్తిగా తీసివేస్తారని తెలిసిన ఓనర్లు ఆంధ్ర ప్రదేశ్ సంఘాన్ని స్థాపించి తద్వారా ఆందోళన చేశారు. ఆందోళన ఫలితంగా 1955-56 సంవత్సరాలలో ప్రాంతాలలో ఎన్ని రిక్షాలుంటే వాటన్నింటిని గుర్తించాలని జి.ఓ. జారీ అయింది.

ఆ జి ఓ ప్రకారం పాత డ్రయివర్లందరుంటే వారందరికి లైసెన్సులు రెన్యూలు చేయవచ్చును. కొత్తరిక్షాకు లైసెన్సుగాని కొత్త డ్రయివరుకు లైసెన్సుగాని యివ్వకూడదని వున్నది. ఆ సమయంలో రెన్యూలు కాక నిల్వవున్న డ్రయివరు లైసెన్సులు ఆరోగ్యం చెడినవారి లైసెన్సులు మరొక డ్రయివరుపేరుతో ట్రాన్సుఫరుచేశారు

మరల ఆ కార్యక్రమం ఆపుమని ఆర్డర్లు ప్రభుత్వం వారిచ్చారు కొత్త డ్రయివర్లకు లైసెన్సులు యివ్వవద్దని ఆర్డర్సు అన్ని ప్రాంతాలకు పంపేవారు.

ఆంధ్రప్రదేశ్ సంఘము రాజమండ్రిలో సమావేశము 1957 ఆగస్టులో జరిపి, అర్హులైన డ్రయివర్లందరకు లైసెన్సులు యివ్వాలని తీర్మానించింది. ఆ తీర్మానాన్ని ప్రభుత్వం అమలుపర్చక పాత డ్రయివర్లు తమ వద్ద వున్న లైసెన్సులు యిత్తడి బిళ్లలు, సైడ్ ఫారాలు పోలీసువారికి యిచ్చి తాము సకాలంలో ఎందువల్ల రెన్యూలు చేయించుకోలేకపోయింది కారణం తెలుపుతూ ఆరజాలుచలానా చెల్లించి దరఖాస్తు పెట్టుకున్న వారందరికి లైసెన్సులు రెన్యూలు చేయుమని, ఆయా ప్రాంతీయ డి.వై.యస్.పి.వారికి ఆర్డర్లు పంపించినది.

కొందరు డ్రయివర్లు ఆ వృత్తులు మానుకొని వారివారి స్వగ్రామాలకు వెళ్ళినారు, కొందరు జబ్బుపడినవారున్నారు, చనిపోయినవారున్నారు. అందువల్ల ఆనాడున్న సంఖ్య ప్రకారం ఆ పాత డ్రయివర్లకే లైసెన్సులు రెన్యూలు చేస్తామని ఆర్డరుపంపించటం న్యాయంకాదని ప్రభుత్వానికి విన్నవించుకొనుచున్నారు.

డ్రయివరు చనిపోతే ఆ లైసెన్సు మరొక డ్రయివరుకు ట్రాన్సుఫర్ చేయించుకొనుటకు ఆర్డరు యిప్పించాలె. ఈ ట్రాన్సుపోర్టు సక్రమంగా నడవాలంటే బండికి ముగ్గురు డ్రయివర్లుండాలె, అందుకుగాను, తగినంత మంది డ్రయివర్లకు లైసెన్సులు యివ్వాలె,

హెక్కి క్యారేజీ చట్టం ప్రకారం ఓనర్లమీద డ్రయివర్లమీద కేసులు పెట్టుతున్నారుకదా. లైసెన్సులు కూడా అచట్టం ప్రకారం ఎందుకివ్వరాదు అని ప్రభుత్వాన్ని ప్రశ్నించుచున్నాను.

——

వైద్య పరిశోధన భారతీయ కౌన్సిల్ డైరెక్టర్ డా॥ సి. జి. పండిటు డిసెంబరు 20వ తేదీ రాత్రి 7-30 గంటలకు రెడ్ హిల్స్‌లోని రేడియం ఇన్‌స్టిట్యూటు హాలులో "భారతదేశంలో క్రిమిరోగాలు" అనే అంశంపై ప్రసంగిస్తారు. మేజర్ కె ఎన్. రావు అధ్యక్షత వహిస్తారు.

నేడు ప్రతిరోజు 2-30 గం॥ ప్రత్యేక మ్యాటిని.
రోజులు మారాయి!
(తెలుగు)
తా॥ నహీదారెహమాన్
ప్రభాత్. హైదరాబాద్
Bahar.

విళంబి సం॥ మార్గశిర శు॥ అష్టమి
రా 6-30 పూటా ఉ 7-30
రా వ 6-18 మొ; 8.0 వరకు
(శాలివాహన శకము; 27-9-1880)
1958 డిసెంబరు 18 గురువారము.

శీఘ్రనిర్ణయ శక్తి

"ఈ కాలములో అన్నిటికంటె గొప్పగుణ మేదో నిర్ణయించుట మిక్కిలి కష్టము. ఒకసారి ఒక గుణము గొప్పదని తోచినచో మరియొకసారి ఇంకొక గుణము శ్రేష్ఠమని తోచుచుండును. కాని ఏదృష్టితో చూచినను శీఘ్ర నిర్ణయశక్తియే ఈనాడు సర్వశ్రేష్ఠ గుణమని అంగీకరించక తప్పదు."

— — వినోబా.

గోలకొండ పత్రిక
ఫోన్. నెం. 3280
1958 డిసెంబర్ 18
గురువారము

చేతి పరిశ్రమలు

నాలుగవ అఖిలభారత చేతిపరిశ్రమలవారము హైదరాబాదు నగరములో ప్రారంభించబడినది. ఈ సందర్భమున ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారు ప్రారంభోపన్యాసము గావించుచు, యీ పరిశ్రమలకు తగిన ప్రోత్సాహము మరియు వ్యాప్తి లభించవలెనని తెలిపియున్నారు. గడచినకొన్ని సంవత్సరాలలో చేతి పరిశ్రమల వ్యాప్తినిగూర్చి ప్రభుత్వముకొంత శ్రద్ధ తీసికొనుచున్నది. ఈ శ్రద్ధ ఫలితముగా చేతి పరిశ్రమలను ప్రోత్సహించవలసిన ఆవశ్యకత సర్వత్ర గుర్తించబడినది. చేతి పరిశ్రమలలో ఉత్పత్తి యగుచున్న వస్తుసముదాయము యొక్క విలువ మరియు సొగసు అందరి చేత హర్షించబడుచున్నది. కాని యిందువలన యీ చేతిపరిశ్రమలలో నిమగ్నులైనవారికితగినంత లాభదాయకముగా యీ పరిశ్రమలు ఉండుట లేదని కూడ తెలియుచున్నది. దేశములో నిరుద్యోగ పరిష్కారానికి యీ చేతిపరిశ్రమలను విని యోగించుకొను అవకాశము కలదు. కాని యీ అవకాశముకూడ పూర్తిగా వినియోగించుకొనబడుచున్నట్లు కానరాదు. మూడవ పంచవర్ష ప్రణాళికలో నిరుద్యోగ సమస్యా పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యము యీయబడినది. తత్‌ఫలితముగా యీ చేతి పరిశ్రమలకు ప్రోత్సాహమునకు, వ్యాప్తికి ఇతోధిక అవకాశాలు కనుపించుచున్నవి.

సహకారసౌధాలనుండి భారతదేశము చేతిపరిశ్రమలు ప్రపంచ ప్రఖ్యాతి గాంచియున్నవి. విదేశాలకు ఎగుమతిగావించి, పెద్ద వ్యాపారముచేయుటకు యీచేతి పరిశ్రమలు చక్కగా ఉపయుక్తమైనవి. అనేకులకు యీ చేతిపరిశ్రమలు జీవనోపాధిని కల్పించినవి. ఉపయోగము మరియు సౌందర్యము రెండింటికిని, యీ చేతిపరిశ్రమలు ప్రత్యేక ప్రాధాన్యము నిచ్చినవి. భారతీయుల కళాభిరుచియీ చేతిపరిశ్రమలలో ప్రతిబింబించుచున్నది. ఒకనాడు అత్యున్నత దశలోనుండి సర్వ ప్రపంచము దృష్టి నాకర్షించిన యీ చేతిపరిశ్రమలు మధ్యకాలమున విస్మరింప బడినవి. తిరిగివీని పునరుద్ధరణకొరకు ప్రస్తుతము కృషి జరుగుచున్నది. ఈ కృషి ఫలితముగా మరల యీ చేతిపరిశ్రమలు అత్యున్నతదశను పొందగలవని ఆశించుచున్నాము. పూర్వకాలమున రాజులు, జమీందారులు, సంపన్నులు వీనిని ఆదరించియుండిరి. ప్రస్తుతము ఇటువంటి ఆదరణకు అవకాశము కనుపించుటలేదు. కావున, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యీ విషయమై ఇతోధిక శ్రద్ధను వహించవలసియుండును.

చేతిపరిశ్రమలలో ఉత్పత్తి యగుచున్న సుకులు అందముతో ఆకర్షించుచున్నప్పటికిని, సామాన్య ప్రజానీకానికి ధరలో అందరానివిగా నున్నవి. అందుచేత యీ వస్తుసముదాయమును సరసమైన ధరలకు లభింపజేయు విషయమై కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు ఆలోచించవలసియుండును. మన దేశములోను, విదేశాలలోను యీ పరిశ్రమలలో ఉత్పత్తి యగుచున్న వస్తుసముదాయము యొక్కువగా విక్రయమగునట్లు ప్రయత్నము చేయవలసియుండును. ఇందుకు తగిన ప్రచారము ప్రత్యేకముగా విదేశాలలో జరుగవలసియుండును. చేనేత వస్త్రాలకు యీ మధ్య విదేశాలలో ముఖ్యముగా అమెరికాలో ఎక్కువ విక్రయ అవకాశాలు లభించుచున్నట్లు తెలియుచున్నది. ఇది సంతోషప్రదమైన సంగతి. ఈవిధముగా ఇతర వస్తుసముదాయమునకు గూడ విదేశాలలో విక్రయ అవకాశాలను విస్తరింపజేయు కృషి జరుగవలసి యున్నది. ఇందువలన విదేశనాణెములను సంపాదించు అవకాశము కలదు. ఈ అవకాశమును పూర్తిగా వినియోగించుకొనవలసి యుండును. తెలుగుదేశము మొదటినుండియును సుందరమైన వస్తుసముదాయము యొక్క ఉత్పత్తికి ప్రఖ్యాతి గాంచినది. ఈ ఉత్పత్తి పెరుగుదలను సముచితముగా ప్రోత్సహించవలసిన అవసరము కలదు.

——

ఎం.ఎల్.ఏ. క్వార్టర్లలో నల్లులబాధ

అసెంబ్లీలో ప్రస్తావన

హైదరాబాద్, డిసెంబరు 17

నిన్న రాష్ట్ర శాసనసభలో ఎం.ఎల్.ఏ. క్వార్టర్లలోని నల్లుల్ని గురించి చర్చవచ్చింది!

సప్లిమెంటరీ డిమాండ్లపై శ్రీ ఎ. చిదంబరరెడ్డి (కాం) మాట్లాడుతూ ఎం.ఎల్.ఏ. క్వార్టర్లలో నల్లులమీద ప్రభుత్వం యుద్ధం ప్రకటించాలని కోరారు. సమాధానమిస్తూ ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి యీ నల్లి బాధా నివారణకు శాసన సభలోని అన్నిపక్షాల ప్రతినిధులతో కూడిన కమిటీకృషిచేయగలదన్నారు.

.....

పట్టభద్రులైనఉపాధ్యాయులకు ప్రాథమిక పరీక్ష

హైదరాబాద్, డిసెంబరు 17

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గ ఆమోదించబడిన సంస్థలలోపనిచేస్తున్న పట్టభద్రులైన ఉపాధ్యాయులను, స్వల్పకాలిక సర్టిఫికేట్ కోర్సులో చేర్చుకొనుటకై 1959 మార్చి 4వ తేదీ బుధవారంనాడు ప్రాథమిక పరీక్ష జరుగుతుందని ప్రభుత్వ పరీక్షల కమీషనర్ ప్రకటించారు. దరఖాస్తులు కార్యాలయములో చేరవలసిన తుది గడువు 31-12-1958 దరఖాస్తు ఫారములు పంపుమని కోరువారు- సొంత చిరునామా కలిగిబిళ్లలంటించిన కవరు మాత్రమే జతపరచవలెను. వివరములకు గెజెట్‌లో త్వరలో ప్రకటించబడు ప్రకటన చూడవచ్చును.

నగరంలో నాటక ప్రదర్శనల ముమ్మరం

సాంస్కృతికోత్సవ వారం ప్రారంభమైంది

హైద్రాబాద్, డిసెం 17

ఈ వారమంతా హైద్రాబాద్ నగరం సాంస్కృతికోత్సవాలతో మార్మ్రోగిపోతున్నది. గత శనివారం 13వ తేదీనాడు ఆదివారం అజంతా ఆర్టు థియేటర్స్ వారి తృతీయ వార్షికోత్సవాలు చిక్కడపల్లిలో జరిగాయి. 14వ తేదీన శ్రీ కాళిదాస కళానిలయంవారు "డయల్ 'ఎం' ఫర్ మర్డర్" కు శ్రీ ప్రఖ్యాత శ్రీరామ్మూర్తి అనుసరణ అగు "ఫణి" నాటకాన్ని 14వ తేదీన ఆంధ్రయువతి మండలి హాలులో ప్రదర్శించారు. ఆదివారం సోమవారంనుండే ఆంధ్రప్రదేశ్ సచివాలయ సాంస్కృతిక సంఘం ఆధ్వర్యాన మూడురోజులపాటు [రేపటి వరకు] నాటికలపోటీ కార్యక్రమాలు సాంస్కృతికోత్సవాల రూపంలో ప్రారంభమయ్యాయి. విద్యాశాఖ ఉద్యోగుల "విషప్రయోగం"తో యీ ఉత్సవాల్ని 15వ తేదీ సాయింత్రం విద్యామంత్రి శ్రీ ఎస్.బి.పి. పట్టాభి రామారావు ప్రారంభించారు. తిరిగి రేపు 18వ తేదీనుండి నాలుగురోజులపాటు అఖిల కళాశాలాంధ్ర విద్యార్థి సంఘం ఆధ్వర్యాన ఆంధ్రాభ్యుదయోత్సవాలు మొదలవుతాయి. కళాభిమానులకు నాటక ప్రేమికులకు నటులకు యీ వారం దినాలూ హైద్రాబాద్‌లో చేత్రితర్పణమౌతుంది.

అజంతా ఆర్టు థియేటర్స్

అజంతా ఆర్టు థియేటర్స్ తృతీయ వార్షికోత్సవాలు 13వ తేదీనాడు ప్రారంభమయ్యాయి. నాటిసభకు రవాణామంత్రి శ్రీ మందుముల నరసింగరావు అధ్యక్షత వహించారు. సంగీతనాట్యకళల వైశిష్ట్యాన్ని మోక్షప్రాప్తికి వాటిప్రాధాన్యాన్ని మంత్రి ప్రస్తావించారు. కుమారి కిశోరి రాజకుమారి భరతనాట్య ప్రదర్శనమిచ్చింది. శ్రీ రాధాకృష్ణ దర్శకత్వాన శ్రీ బాలగంగాధర తిలక్ వ్రాసిన "సుచిత్ర ప్రణయం" హాస్యనాటిక, 'మానవుడు' ఏకాంకికలను ప్రదర్శించారు. గౌరవ కార్యదర్శి శ్రీ వి పూర్ణచంద్రరావు తన నివేదికలో 1956 డిసెంబరు 14న తమ సంస్థ స్థాపించబడిన నాటినుండి జరిగిన కృషి వివరించారు. ప్లానింగ్ మంత్రి శ్రీ వి.బి. రాజు అధ్యక్షతన అప్పటి సమాచార శాఖ డైరెక్టరు శ్రీ కపిల కాశీపతి దీన్ని ప్రారంభించారు. ఈ యేడు జరిగిన ఎన్నికల్లో శ్రీ టి వేణుగోపాల రెడ్డి [అడ్వొకేట్] అధ్యక్షుడుగా, శ్రీ వి పూర్ణచంద్రరావు కార్యదర్శిగా, శ్రీ పి రాజేశ్వరరావు [అన్వేష్ పెయింట్స్] కోశాధికారిగా శ్రీ వై. గోవిందరావు ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు.

మరునాడు పద్మశ్రీ స్థానం నరసింహారావు అధ్యక్షతన "దొంగ వీరడు" నాటకాన్ని ప్రదర్శించారు. సంస్థ అధ్యక్షులు శ్రీ వేణుగోపాల రెడ్డి బహూకరించిన వెండి కప్పును కుమారి కిశోరి రాజకుమారికి శ్రీ స్థానం నరసింహారావు అందజేశారు. ఆయన నటుల పాండిత్యాలను ప్రశంసించారు.

శ్రీ కాళిదాస కళా నిలయం

శ్రీ కాళిదాస కళా నిలయంవారు "ఫణి" నాటకాన్ని చక్కని హంగులతో ప్రదర్శించారు. ప్రదర్శనానికి శ్రీ కల్య సూర్యనారాయణ ఆధ్వర్యం వహించారు. ప్రదర్శనానికిదర్శకత్వం సాంకేతిక విశిష్టతలను నిర్వహించిన నిలయ కార్యదర్శి శ్రీ యం. వి. చలపతిరావు టెలిఫోన్ సంభాషణలను వినిపించే పద్ధతిలోను, మైక్ ద్వారా నటుల సంభాషణలు స్పష్టంగా ప్రసారం కావడానికి అవసరమైన ఏర్పాట్లలోను మరింత శ్రద్ధతీసుకొని ఉండవలసింది. నటీనటులందరిలోను ఫణిగా శ్రీ శ్రీరాములు అభినందనీయంగా నటించారు. స్థల కాలాలను అనుసరించి సంభాషణలలోకొద్దిపాటిమార్పులను- రచయిత కూడా హాజరైనారు కనుక వారి అంగీకారంతోనే-అమలుజరిపి ఉంటే రాణించేది. ఇటువంటి సూక్ష్మమైన పాయింట్స్‌తోకూడి నడిచే నాటకాలను చూసే అలవాటు తెలుగు ప్రేక్షకులలో క్రమంగాగాని అభివృద్ధి చెందదు.

సెక్రటేరియట్ సాంస్కృతికోత్సవాలు

విద్యా శాఖ ఉద్యోగుల "విషప్రయోగం"తోసచివాలయ సాంస్కృతిక సంఘంవారునిర్వహిస్తున్న నాటకోత్సవాలను 15వ తేదీన విద్యా మంత్రి శ్రీ పట్టాభి రామారావు ప్రారంభించారు. ఆనాడే ప్లానింగ్ శాఖవారు శ్రీ సోమంచి యజ్ఞన్నశాస్త్రి వ్రాసిన "మాయ నొప్పులు" ప్రదర్శించారు. మరునాడు హోం మంత్రి శ్రీ రంగారెడ్డి అధ్యక్షతన ఆరోగ్య స్థానిక స్వపరిపాలన శాఖవారు "మానవుడు". న్యాయ శాఖవారు "లంచాధికారి". హోం శాఖవారు "విముక్తుడు" ప్రదర్శించారు. నేడు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అధ్యక్షతన విద్యా శాఖవారు "బంగారు సంకెళ్ళు", ఆర్థిక శాఖవారు 'రెండురెళ్ళు', జనరల్ అడ్మినిస్ట్రేషన్ శాఖవారు 'విముక్తుడు' ప్రదర్శించారు. శ్రీమతి నాగరత్నమ్మా సంజీవరెడ్డి బహుమతులు పంచారు.

ఈ నాటికల పోటీలకు బహుమతి నిర్ణేతలుగా శ్రీ బోయి భీమన్న, శ్రీ సి. నారాయణరెడ్డి, డా॥ కృష్ణమూర్తి వ్యవహరించారు.

నవమ ఆంధ్రాభ్యుదయ ఉత్సవాలు

ఇక రేపు డిసెంబర్ 18వ తేదీ సాయంత్రం 5 గంటలకు నిజాం కళాశాల ఆవరణలో అఖిల కళాశాల ఆంధ్రవిద్యార్థి సమష్టి సంఘ ఆధ్వర్యమున నవమ ఆంధ్రాభ్యుదయోత్సవాల ప్రారంభోత్సవము జరుగనున్నది. ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి యీఉత్సవాన్ని ప్రారంభిస్తారు.

శ్రీ యమ్. ఆర్. అప్పారావు [ఎం. ఎల్. ఎ.] అధ్యక్షత వహిస్తారు. శాసనమండలి సభ్యులు కవిసమ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ ప్రసంగిస్తారు. బెనర్జిబృందరుమప్రార్థనగీతము పాడుతారు. ఈ ఉత్సవాలు జరిగే నాల్గుదినాలూ వినోద కార్యక్రమాలుంటాయి. [మా. వి.]

యువకులపైగల గురుతర బాధ్యత

ప్రజాస్వామ్య పరిరక్షణఅని భారత యువక సమాజ్ గోష్ఠిలో శ్రీ బూర్గుల ఉద్బోధ

హైద్రాబాద్, డిసెం 17

కేరళ గవర్నర్ శ్రీ బూర్గుల రామకృష్ణారావు నిన్న మధ్యాహ్నం ఉస్మానియా విశ్వ విద్యాలయంఆవరణలో భారత యువక సమాజ్ ఏర్పాటుచేసిన "శ్రేయోరాజ్యంలో యువకుల పాత్ర" అనే గోష్ఠిలో మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించి స్వాతంత్ర్యాన్ని పటిష్ఠంచేయడానికి యువకులుతమపై గల గురుతర బాధ్యతను గుర్తించాలని అన్నారు.

శాసనసభ స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు అధ్యక్షత వహించారు

శ్రీ రామకృష్ణారావు తమ ప్రసంగంలో ప్రజలకు భావ ప్రకటనా స్వాతంత్ర్యాన్ని మంజూరిచేయడం భారతరాజ్యాంగంలోని ముఖ్యాంశమని అన్నారు. దేశంలోని యువకులు ఆ ప్రాముఖ్యాన్ని గుర్తించడమే గాక దానిపై ఒకఅభిప్రాయాన్ని అభివృద్ధి పరుచుకోవాలని ఆయనన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి ఈ గోష్ఠిలో ప్రసంగిస్తూ సోషలిస్టు వ్యవస్థ సమాజ నిర్మాణములో యువకులు ముఖ్యమయిన పాత్రను నిర్వహించాలన్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పిడతలరంగారెడ్డి ప్రజలుశ్రేయోరాజ్యం నిట్ల తమ బాధ్యతల్ని నిర్వహించాలన్నారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయవైస్ ఛాన్సలర్ డా॥ డి.ఎస్. రెడ్డి పౌరులు ఒక కర్తవ్యాన్ని కలిగి ఉండి, దాన్ని నెరవేర్చడానికి కృషిచేయాలన్నారు. జీవితంలో విజయాన్ని సాధించడానికి కూడ అవి అవసరం. యువతీ యువకులలో నిరక్షరాస్యుల్ని విద్యావంతుల్ని చేసే బాధ్యతను స్వీకరించుడని కూడ ఆయన యువకుల్ని కోరారు.

శాసనసభ డిప్యూటీ స్పీకర్ శ్రీ కొండా లక్ష్మణ్ కుల, మత తత్వం యొక్క ప్రమాదాల్ని వివరించి వాటికి లోనుకారాదని విద్యార్థుల్ని హెచ్చరించారు.

శ్రీ ఎం. నాగశయన రెడ్డి వందన సమర్పణం జేశారు.

లక్ష్మీ, సరస్వతులు కలిసి ఉండొచ్చు

శ్రీ బూర్గుల రామకృష్ణారావు నిన్న సాయంత్రం రాజస్థానీ(మార్వాడీ) విద్యార్థి సంఘానికి ప్రారంభోత్సవము చేస్తూ లక్ష్మీ, సరస్వతులు కలసి ఉండరనే పాతసామెత నేటి దేశకాల పరిస్థితులలో సరిపోదని అన్నారు.

హైద్రాబాద్‌లో రాజస్థానీయులతో తనకు చాల సన్నిహిత సంబంధాలుండేవనీ, వారిసమస్యలు తనకుబాగా తెలుసునని ఆయనన్నారు.

శ్రీ రామకిషన్ భూత్, ప్రొఫెసర్ కిషన్‌చంద్ జైన్ ప్రభృతులు కూడ ప్రసంగించారు. ....—

ఇరాక్‌లోని కుర్దువర్గీయుల తిరుగుబాటు

బీరుట్, డిసెంబర్ 17

ఇరాక్‌లోని పదిలక్షల కుర్దు తెగ ప్రజల నాయకుడు ముల్లా ముస్తఫా అల్ బార్జీని అరెస్టుతో ఈ వర్గీయులు తిరుగుబాటును ప్రకటించారని లెబనీస్ వార్తాపత్రిక అల్ జరీదా తెలుపుచున్నది. ఇరాక్ ప్రధాని బ్రిగేడియర్ కరీమ్ కాసిం ఉత్తర్వుపై ఈ ముల్లా గృహనిర్బంధంలో ఉంచబడినాడట.

1958-59 నుంచి ఆంధ్రప్రదేశ్‌లో ఉచిత నిర్బంధ విద్య

మూడు జాతీయ వికాస మండలాల్లో

న్యూఢిల్లీ, డిసెం 17

ఆంధ్ర ప్రదేశ్, బీహారు ప్రభుత్వాలూ. ఢిల్లీ కార్పొరేషనూ సమానాధికారంగా సార్వజనీన ఉచిత నిర్బంధ విద్యావిధానాన్ని ప్రవేశపెట్టాలని నిర్ణయించినట్లు కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి లోక్ సభలో శ్రీ ఝూలన్ సిన్హా అడిగిన ప్రశ్నకు సమాధానంచెప్పారు. 1958-59వ సంవత్సరంలో యీ విద్యావిధానాన్ని మూడు జాతీయ వికాస మండలాలలో ప్రవేశపెట్టాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. బీహారు ప్రభుత్వం 1959 జనవరి నుంచి 17 జాతీయ వికాస, సమాజ వికాస మండలాలలోనూ, ఢిల్లీ కార్పొరేషను కూడా అదనపు భవిష్యత్తులో రెండు జాతీయ వికాస మండలాలలోనూ యీ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టాలని నిర్ణయించినట్లుగా కూడా ఆయన వివరించారు.

భారతదేశాన్ని సందర్శించిన విదేశీయులు

ఈ యేడాది నవంబర్ నెలాఖరు వరకూ దాదాపు 29,500 మంది విదేశీయులకు ప్రవేశంతో ఇంచుమించు అన్ని దేశాలవారికీ, భారత దేశం సందర్శించేందుకు వీసాలిచ్చారని దేశీయాంగమంత్రి, శ్రీ గోవిందవల్లభ్ పంత్ లోక్‌సభలో శ్రీ వదమ్ దేవ్ అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానం చెప్పారు.

వారిలో 11,921 మంది విదేశీయులనీ మిగిలినవారు వ్యాపారస్తులనీ కూడా ఆయన తెలియజేశారు.

నగరంలో జాతీయ థియేటర్ నిర్మాణం

శాసన మండలిలో ప్రతిపక్ష నాయకుని సూచనతో ఆర్థికమంత్రి ఏకీభావం

హైద్రాబాద్, డిసెం 17

ఆంధ్రప్రదేశ్ శాసనమండలి నిన్న సప్లిమెంటరీ డిమాండ్లను పరిశీలించి నప్పుడు 20 మంది సభ్యులు చర్చలో పాల్గొన్నారు. శాసన సభ యీ డిమాండ్లను ఆమోదించి ఉంది, 1958-59 సంవత్సరానికి రు 16,46,100 సప్లిమెంటరీ డిమాండ్లను ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రతిపాదించారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ మక్దూం మొహియుద్దీన్ చర్చను ప్రారంభిస్తూ పోచంపాడు ప్రాజక్టు పనిని ప్రారంభించవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సాహిత్య, సంగీత నాటక అకాడమీలను విస్తృతపరచాలన్నారు. తెలంగాణలోని ప్రయివేట్ కళాశాలలన్నిటినీ ప్రభుత్వం తీసుకోవాలన్నారు. హైద్రాబాద్‌లో జాతీయ థియేటర్‌ను నిర్మించాలన్నారు.

శ్రీ వై.ఎస్.రావు (సో) హార్లీ ఎక్కొండలపై ఖర్చును విమర్శించారు. అది ప్రముఖులకేగాని బీద ప్రజలకు ఉపయోగ పడదన్నారు. దానికిచేసే ఖర్చు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి వినియోగించాలన్నారు.

శ్రీ కాళోజి నారాయణరావు(స్వ) సాహిత్య అకాడమీ సరియైన విధంగా ఏర్పడలేదని విమర్శించారు. సాహితీ సేవచేస్తున్న అనేక సంస్థలు విస్మరించబడినందుకు ఆయన విచారం వెలిబుచ్చారు.కొందరు వ్యక్తుల్ని కూడ గట్టుకోడానికే ప్రభుత్వం దాన్ని ఏర్పాటు చేసినట్లు కనబడుతుందన్నారు.

శ్రీమతి కడపరామ సుబ్బమ్మ, శ్రీనివర్తి వెంకటసుబ్బయ్య (కాం) రాయలసీమ ప్రాంతంలో ఇరిగేషన్ సౌకర్యాల్ని అధికం చేయాలన్నారు. సిద్ధేశ్వరం ప్రాజక్టుకు అధిక ప్రాధాన్యనివ్వాలని శ్రీమతి రామసుబ్బమ్మ అన్నారు.

శ్రీ వై. ఈశ్వర రెడ్డి (కమ్యూ) తుంగభద్ర ప్రాజక్టును దశలవారిగా విభజించక మొత్తంగా త్వరలో నే పూర్తిచేయాలన్నారు.

శ్రీ గురువారెడ్డి (కమ్యూ) కూనీలు- ముఖ్యంగా రాజకీయ కూనీలు- పెరిగిపోయినవనీ, యీ విషయమై తగు చర్యల్ని గైకొనాలనీ అన్నారు.

శ్రీ డి-వి- సుబ్బశాస్త్రి (స్వ) పరిశ్రమలకు ప్రభుత్వం యిచ్చిన ఋణాలను షేర్లుగా మార్చి వాటియాజమాన్యాన్ని అభివృద్ధి పరచడంలో సహకరించాలన్నారు.

శ్రీమతి మానికొండ సూర్యావతి (కమ్యూ) చెఅకు సెస్‌ఫండ్ నుండి పుంతరోడ్లను ఎక్కువగా నిర్మించాలన్నారు.

ఇంకా శ్రీ తుమ్మలపల్లి వీరభద్రరావు, శ్రీమతి భారతీదేవి రంగా (కాం), శ్రీ ఐ సదాశివన్ [కమ్యూ], శ్రీ సింగరాజు రామకృష్ణయ్య [స్వ] ప్రభృతులు ప్రసంగించారు. గ్రామీణ విద్యుచ్ఛక్తి పథకాలను- ముఖ్యంగా వ్యవసాయానికి- చేపట్టాలని చాలమంది విజ్ఞప్తిచేశారు.

ఆర్థికమంత్రి చర్చకు జవాబిస్తూ పేకమిటీ నివేదికపై ప్రభుత్వ నిర్ణయంవలన ఉపాధ్యాయులు కూడ ప్రయోజనాన్ని పొందగలరన్నారు. నగరంలో జాతీయ థియేటర్‌ను నెలకొల్పాలనే ప్రతిపక్ష నాయకునితో ఏకీభవించారు. తాను యీ అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తెస్తానన్నారు.

....—

నిమ్నజాతులవారికి ఒక'కు టుంబ కమతం' భూమికి పట్టా యివ్వాలి

అదిహిందూ సంఘ సేవాలీగ్ అభ్యర్థన

హైద్రాబాదు, డిసెం 17

అదిహిందూ సంఘ సేవాలీగ్ మేనేజింగ్ కమిటీ డిసెంబరు 18వ తేదీన సమావేశమై ప్రభుత్వభూములను సేద్యంచేస్తున్న నిమ్నజాతులు, తదితర భూములులేనిబీదవారికి ఒక "కుటుంబ కమతం" భూమికి పట్టా యివ్వాలని రెవిన్యూమంత్రికి విజ్ఞప్తి చేస్తూ ఒక తీర్మానం చేసింది-

తెలంగాణలోపోరంబోకుమున్నగు భూములను కేటాయించడంలో యిన్ని ఎకరాలనిగాక ఒక కుటుంబకమతాన్ని నిర్ణయించాలని కమిటీ విజ్ఞప్తి చేసింది

బెర్లిన్ సమస్య :

రష్యా సూచనకు నాటో తిరస్కృతి

ఒక్క అంగుళం చోటిస్తే, కృశ్చేవ్ మైలుదూరం ఆక్రమిస్తాడని డల్లెస్ రిమార్కు

పారిస్, డిసెం 17

పశ్చిమ రాజ్యాల బాధ్యతలు అవసరమని తోచినన్నాళ్లు బెర్లిన్ నగరంలో అగరాజ్యత్రయం అస్తిత్వానికి భంగంకలిగించే పరిష్కారమార్గానికి అట్లాంటిక్ సంధి సమాఖ్య సభ్య రాజ్యాలు అంగీకరించజాలవని నిన్న రాత్రి నాటో ప్రకటన ఒకటి వెల్లడించింది. బెర్లిన్‌కు ఇతర స్వతంత్ర దేశాలకూ మధ్యరవాణా వార్తా వహన సౌకర్యాలను గురించి కూడా హామీ ఇవ్వజాలమని నాటో కౌన్సిల్ ప్రకటనలో ఉంది.

మొత్తంజర్మనీ సమస్యలు, ఐరోపా భద్రత, నిరాయుధీకరణ మున్నగు అంశాలపై చర్చలకు పశ్చిమ రాజ్యాలిప్పటికీ సిద్ధమేనని ఆ ప్రకటనలో ఉంది

అంతర్జాతీయ ఒప్పందాలకు చెందిన కార్యక్రమాల నుండి ఏ రాజ్యముగాని సొంతంగానిర్ణయం గ్రహించి వైదొలగే హక్కుకలిగిలేదని కూడా నాటో కౌన్సిల్ ప్రకటించింది.

నిన్న నాటో కౌన్సిల్‌కు చెందిన 15 రాజ్యాలు సమావేశమై బెర్లిన్ సమస్యను చర్చ

తెలంగాణ విద్యా సమస్యలపట్ల ప్రభుత్వ వైఖరి

శాసనమండలిసభ్యుల అసంతృప్తి

హైదరాబాద్, డిసెంబర్ 17

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయుల పట్ల భద్రుల ని యోజక వర్గములనుండి యెన్నికయైన శాసనమండలిసభ్యుల సన్మానము రాష్ట్ర ప్రభుత్వోపాధ్యాయ సంఘము తరపున గత ఆదివారం సాయంత్రము సుల్తానుబజారు ప్రభుత్వోన్నత పాఠశాలయందు జరిగినది. శ్రీ అశావుల్ రహమాన్, శ్రీ శాలోజి నారాయణరావు, శ్రీ కె. మనోహరరావు, శ్రీ యస్. రామకృష్ణయ్య, శ్రీ శ్రీరామమూర్తి, శ్రీ డి-యస్ సుబ్రహ్మణ్యం, శ్రీ వెంపటి పురుషోత్తం, శ్రీమతి కె సీతామహాలక్ష్మి సమావేశమునందు పాల్గొనిరి

అతిథులను ఆహ్వానిస్తూ శ్రీ వి. వి. రాఘవాచారి ప్రభుత్వోపాధ్యాయ సంఘము గత 15 సంవత్సరములనుండి సాధించిన విజయములను నివేదించి, రాష్ట్ర పునర్నిర్మాణానంతరం తెలంగాణా ఉపాధ్యాయుల నెదుర్కొన్న క్లిష్ట సమస్యలను స్పష్టపరిచారు శ్రీ అశావుల్ రహమాన్ ఉపాధ్యాయుల వ్యయ ప్రమాణముచూపే సూచికను యూనియన్ సిద్ధముచేసి ప్రభుత్వము ముందు ఉంచుటకు కృషిచేయవలెనని హితవొసంగిరి. శ్రీ మతి కె. సీతామహాలక్ష్మి ఉపాధ్యాయుల సమస్యలు మానవతా దృష్టితో పరిశీలింపవలసిన అవశ్యకత ఉన్నదని ఉద్ఘాటించిరి. శ్రీ కె. మనోహరరావు తెలంగాణా రక్షణల దృష్ట్యా, యూనియన్ వారి 18 డిమాండ్లను ప్రభుత్వము పరిపూర్ణముగా అంగీకరింపవలెనని కోరిరి. తెలంగాణా సమస్యలపట్ల ప్రభుత్వము పరిణామైన వైఖరి ప్రదర్శింపనందుకు విచారించిరి. శ్రీ శ్రీరామమూర్తి ప్రభుత్వోద్దేశము ఏదో విధంగా బిల్లులను అంగీకరింపచేయడం గానేఉన్నదని ప్రతిపక్షం వారి నిర్మాణాత్మక సూచనలమకూడ తోసివేయడంచూస్తే వారు ఉపాధ్యాయులపట్లగాని, విద్యాప్రగతిపట్లగాని సుముఖముగాలేరని విదితమనీ ప్రకటించిరి. శ్రీ యస్. రామకృష్ణయ్య ఆంధ్రప్రాంతములోని ఎలిమెంటరి ఉపాధ్యాయుల పరిపూర్ణ సహకారము ప్రభుత్వోపాధ్యాయ సంఘమునకు కలదని హామీ యిచ్చిరి. శ్రీ వెంపటి పురుషోత్తం తమ ప్రసంగంలో ప్రభుత్వోపాధ్యాయ సంఘము సౌత్ ఇండియన్ టీచర్స్ సంఘంకన్న ఉన్నత స్థాయిలో నడుపబడుచున్నందుకు కార్యకర్తలను అభినందించిరి. శ్రీ శాలోజి నారాయణరావు పంచాయతీ సమితులకు 'ప్రాథమిక విద్య' అప్పగించుచర్య దుష్పరిణామాలకు దారితీయగలదని హెచ్చరించిరి. బ్లాక్ డెవలప్ మెంట్ ఆఫీసర్లు తమ అధికారమును యిప్పుడే దుర్వినియోగము చేయుచున్నారనీ యికముందు వారి అధికార తత్వముతో గ్రామాభ్యుదయమునకు సరియైన వాతావరణము సృష్టి కాజాలదనివారు వక్కాణించిరి.

జనరల్ సెక్రటరీ శ్రీ కె. రామచంద్రారెడ్డి వందన సమర్పణముతో కార్యక్రమము ముగిసెను.

(ప-వి)

కాంగ్రెస్‌ను అన్నిస్థాయిలో సంఘటితం చేయాలి

ముఖ్య మంత్రి సలహా

హైదరాబాద్, డిసెంబరు 17

జిల్లా కాంగ్రెస్ కమిటీల అధ్యక్ష కార్యదర్శుల తుదిసమావేశంలో ముఖ్య మంత్రి శ్రీసంజీవ రెడ్డి ప్రసంగిస్తూ మండల కన్వెన్షన్‌లు జిల్లా రాజకీయ మహాసభల వచ్చే మూడు నాల్గు నెలలలో జరిపి కాంగ్రెస్ సంస్థను అన్ని స్థాయిలలో బలపరచాలని దీనిని వీడల పార్టీగా అభివృద్ధి చేయాలని సలహా ఇచ్చారు.

ముఖ్య మంత్రికి వివిధ జిల్లాల కాంగ్రెస్ కమిటీల అధ్యక్ష కార్యదర్శులు ప్రభుత్వ అధికారులు కొందరిలో అవినీతి కలదని ప్రజల ఇబ్బందుల నివారణకు అధిక ఆలస్యం జరుగుచున్నదని నివేదించారు. నీరా సాసైటీల నిర్వహణ అసంతృప్తికరముగా ఉన్నదనిగూడా తెలిపారు.

వీరికి ముఖ్య మంత్రి తమ దృష్టికి అవినీతికి సంబంధించిన నిర్దిష్టమైన కేసుల తీసుకొనిరావాలని అప్పుడే తగుచర్య తీసుకొనడం సాధ్యమని సలహా ఇచ్చారు. నీరా సొసైటీల గూర్చి వీని స్థాపనకు అంగీకరించడంలోగల ప్రభుత్వ ఉద్దేశాన్ని వివరించారు. ఈ సొసైటీలు సమర్థవంతంగా నిర్వహింపబడేలా ప్రభుత్వం అవసరమైన అన్ని జాగ్రత్తల తీసుకొనగలదన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి సంతృప్తికరంగానే ఉన్నదని పోలీసులకు ఫయిరింగ్ చేసే అవసరం కలుగడంలేదని అన్నారు.

.....

డిగాల్ అమెరికా పర్యటన

ప్యారిస్, డిసెం 17

ఫ్రెంచి ప్రధాని జనరల్ ఛార్లెస్ డిగాల్ వచ్చే యేడాది అమెరికాలో పర్యటనకు వెళ్లుతాడని తెలుస్తున్నది; కాని స్పష్టమైన తేదీ ఇంకా వెల్లడి కాలేదు.

జనరల్ డిగాల్ ఫ్రెంచిఅధ్యక్షుడుగానే ఎన్నికయేట్లయితే యీ పర్యటన పగౌరవ సలాంచన పూర్వకంగా ఉండగలదు.

నయాపూల్ వద్ద జేబు దొంగతనం

హైదరాబాదు, డిసెం 17

గడచిన శుక్రవారంనాడు మధ్యాహ్నం 12 గంటల సమయానికి నయాపూల్ బస్సు స్టాండువద్ద పెద్దజేబు దొంగతనం జరిగింది- గోల్కొండ పత్రికలో పనిచేస్తున్న శ్రీ వెంకటనరసయ్య అను నాతనినుండి రు- 885 లు గల పర్సు ఎవరో జేబు కత్తిరించి కొట్టివేశారు-

బస్సు స్టాండులవద్ద ఇలాంటి జేబు దొంగతనాలు అధికమౌతున్నాయి; నగర పోలీసు శాఖ జేబు దొంగలపట్ల కఠిన చర్యలుగైకొంటూ యీచోరీల పట్ల శ్రద్ధవహించాలని అభ్యర్థించబడుతున్నది-

సంద్యాల ఉప ఎన్నిక

కాంగ్రెసు అభ్యర్థి నిర్ణయానికై శ్రీ రామచంద్రారెడ్డి పయనం

హైదరాబాదు, డిసెం 17

సంద్యాల శాసనసభ్యుడు జి రామిరెడ్డి మరణంవల్ల ఏర్పడిన ఖాళీకి జరిగే ఉప ఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థిని నిర్ణయించడానికి ప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి స్థానిక నాయకులతో చర్చించేందుకు 23వ తేదీన సంద్యాల వెళ్లుతారు ఆయనవెంట కర్నూలు డి-సి-సి అధ్యక్షుడు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి (ఎం-ఎల్-సి), శాసనసభా కాంగ్రెసుపార్టీ కార్యదర్శి శ్రీ విజయభాస్కరరెడ్డి కూడా వెళ్ళుతారు.

ఈ నెలాఖరుకు శ్రీ రామచంద్రారెడ్డి ప్రదేశ్ ఎన్నికల కమిటీకి నివేదిక సమర్పించగలరు. మచిలీపట్నంలో 31న జరిగే ప్రదేశ్ ఎన్నికల కమిటీ సమావేశంలో యీ నివేదిక చర్చించబడి నిర్ణయం గైకొనబడుతుంది.

శ్రీమతి కుసుం గజపతిరాజు రాజీనామావల్ల ఏర్పడిన గజపతి నగరం నియోజకవర్గం ఖాళీ పూరించడానికి కూడా కాంగ్రెసు అభ్యర్థిని అప్పుడే నిర్ణయిస్తారు

పార్లమెంటు ముందు సత్యాగ్రహం

ఢిల్లీకి 11 వందల మంది మహారాష్ట్ర వాలంటీర్లు

బొంబాయి, డిసెం 17

బొంబాయి – మైసూరు సరిహద్దులోని మరాఠీ మాట్లాడే ప్రాంతాలను బొంబాయి రాష్ట్రంలో చేర్చాలని ఆందోళనచేస్తున్న సుమారు 750 మంది సంయుక్త మహారాష్ట్ర సమితి వాలంటీర్లు నేటి ఉదయం రైలులో ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు. వారు డిసెంబర్ 18 వ తేదీన పార్లమెంటు భవనం ముందు సత్యాగ్రహం చేస్తారు 850 మంది వాలంటీర్లు నిన్నరాత్రి బయలుదేరి వెళ్ళారు.

ఢిల్లీకి మీనన్ ప్రయాణం

ఈజనరల్ అసెంబ్లీ అంతగొప్పగా లేదని వ్యాఖ్య

న్యూయార్క్, డిసెంబర్ 16

గత రాత్రి విమానంలో భారత రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ లండన్ మీదుగా న్యూఢిల్లీకి బయల్దేరి వెళ్ళారు. శ్రీ మీనన్ లండన్‌లో కొన్నాళ్ళు ఉంటారు.

జనరల్ అసెంబ్లీని గురించి మీరు అసంతృప్తి చెందుతున్నారా అనిప్రశ్నించగా ఆయన "ఇది ఉత్తమసమావేశం మాత్రంకాదు చర్చలుకూడాగొప్పగా గాని, శ్రద్ధతోగాని జరుగలేదు" అని జవాబిచ్చారు.

బెర్లిన్ సమస్యపై ఆయన ఏమీ వ్యాఖ్యానించలేదు.

.....

పేజీలను బట్టి పత్రిక ధర నిర్ణయం

ప్రతిపాదన యింకా పరిశీలనలోనే ఉన్నదని కేస్కార్

కొత్తఢిల్లీ, డిసెం 17

పేజీలనుబట్టి పత్రికల ధరను నిర్ణయించాలనే ప్రతిపాదన యింకా పరిశీలనలోనే ఉన్నదని నేడు లోకసభలో శ్రీ డి. సి శర్మ ప్రశ్నకు జవాబిస్తూ సమాచార శాఖా మంత్రి డా॥ బి వి కేస్కార్ అన్నారు.

ప్రస్తుతం వర్కింగ్ జర్నలిస్టుల వేతనాలబోర్డు నివేదిక కొరకు ఎదురు చూస్తున్నామనీ అది చేరిన వెంటనే యీ విషయాన్ని నిర్ణయిస్తామనీ మంత్రి అన్నారు.

.....

లోకసభ సమావేశం ఒకరోజు పొడిగింపు

పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కోర్కెపై

న్యూఢిల్లీ, డిసెం 17

లోకసభ ప్రస్తుత సమావేశాన్ని నిర్ణీత తేదీకన్నా మరొకరోజు కొనసాగించుటకు అంగీకరించినది. పూర్వ కార్యక్రమాన్ని అనుసరించి ఈనెల 19వ తేదీతో పూర్తిఅయ్యే లోకసభ ప్రస్తుత సమావేశం 20వ తేదీవరగూడా జరుగుతుంది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి సత్యనారాయణ సిన్హా కోర్కెపై ఈ పొడిగింపు జరుగుచున్నది.

కేరళకు మరో 10 వేలటన్నుల బియ్యం అవశ్యకత

హైద్రాబాద్, డిసెం 17

కేరళాహోంమంత్రి శ్రీ కె.సి. జార్జి నిన్న ఇక్కడికివచ్చి రాష్ట్రాహోంమంత్రి శ్రీవి. రామారెడ్డితో చర్చలు జరిపారు. వెంటనే కేరళకు మరో 10 వేల టన్నుల బియ్యం సంపాదించే అవకాశాల్ని గురించి వారిరువురు నేడుకూడా చర్చిస్తున్నారు.

అకాడమీచే ఉర్దూలో రెండు గ్రంథాల ప్రచురణ

డిసెంబర్ 20 వ తేదీన ఉర్దూ హాలులో గవర్నర్ చే ఆవిష్కరణ

హైదరాబాద్, డిసెం 17

1900 నుండి 1950 వరకూగల కాలంలోని ఉర్దూ రచయితల గద్య, పద్య కావ్యాలను రెండు గ్రంథాలుగా ప్రచురించాలని ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ నిర్ణయించి, ఆ పనిని పూర్తిచేసింది. ప్రతి గ్రంథంలో 950 పేజీలు ఉంటాయి

డిసెంబర్ 20 వ తేదీ సాయింత్రం హిమాయత్‌నగర్‌లోని ఉర్దూ హాలులో జరిగే సభలో యీ గ్రంథాలను ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ ఖాన్ సేహెబ్ ఆవిష్కరణోత్సవం చేస్తారు. అకాడమీ అధ్యక్షులైన కేంద్ర రెవిన్యూ, పౌర వ్యయాల మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి సభకు అధ్యక్షత వహిస్తారు.

.....

రిండర్ పెట్టు నిర్మూలన పథకం

హైద్రాబాద్, డిసెంబర్ 17

గత నవంబరు నెలలో యీ పథకం క్రింద పనిచేస్తున్న సిబ్బంది, 2,82,021 పశువులకు టీకాలువేశారు. వీటితో కలిసి, ఇంతవరకు టీకాలువేసిన పశువుల సంఖ్య 42,88,828 కు పెరిగింది ఈ నెలలో కృష్ణా జిల్లా కైకలూరు తాలూకాలోనూ, ప. గో. జిల్లా నర్సాపురం తాలూకాలోనూ, తూ గో. జిల్లా పెద్దాపురం తాలూకాలోనూ, ఏజన్సీలోని గూడెం తాలూకాలోనూ, విశాఖ జిల్లా అనకాపల్లి తాలూకాలోనూ, శ్రీకాకుళం జిల్లా టీపురుపల్లి తాలూకాలోనూ, ఖమ్మం జిల్లా బూర్గుంపాడు తాలూకాలోనూ, వరంగల్లు జిల్లా పరకాల తాలూకాలోనూ అమలు జరిగింది.

.....

పోలీసు రేడియో ఆఫీసర్ల సమావేశం

న్యూఢిల్లీ, డిసెం 17

పోలీసు రేడియోశాఖను ఆధునికీకరించి, విస్తృతంచేసే విషయాలను చర్చించేందుకు భారతదేశంలో వివిధ ప్రాంతాలలో పనిచేస్తున్న పోలీసు రేడియో ఆఫీసర్లు ఈనెల 18 వ తేదీ నుంచి 23 వ తేదీవరకూ ఢిల్లీలోసమావేశమవుతారు. దేశీయాంగమంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ బి.ఎన్. ఝా ఈ సమావేశానికి ప్రారంభోత్సవము జరుపుతారు. సామాన్యంగా శాంతి భద్రతలను కాపాడే విషయాలలోనే శాక వరదలూ, తుఫాన్‌లూ, కరువు కాటకాలూ, మిడతల దాడి మొదలయిన యితర బాధలు వచ్చినప్పుడు గూడా పోలీస్ వైర్‌లెస్ శాఖ సేవ చేస్తోంది.

అన్నిరాష్ట్రాల్లోనుపోలీస్ రేడియో శాఖలను అతిశీఘ్రంగా విస్తృతపరుస్తున్నారు. ఆధునిక సాంకేతిక సామగ్రులను విశేషముగా వాడుతున్నారు. మారుమూల ప్రాంతాలలో పోలిమేర చక్కిల్లోకూడా ఈసాధనాలు అమరుస్తున్నారు.

కళారంగంలో రాజకీయ వివక్షత

రేడియో, సాహిత్య అకాడమీలపై మగ్దుం మొహియుద్దీన్ విమర్శ

హైద్రాబాద్, డిసెంబరు 17

కళారంగంలో కూడా పార్టీ వివక్షతలు చూపబడుతున్నాయనీ తాను కమ్యూనిస్టును కాబట్టి ఆలిండియా రేడియోద్వారా ప్రేమగీతాలుకూడా పాడజాలకున్నానని నిన్న శాసనమండలిలో సప్లిమెంటరీ డిమాండ్లపై ప్రసంగిస్తూ మగ్దుం మొహియుద్దీన్ అన్నారు.

రాజకీయోద్దేశాలతో ప్రముఖ సాహిత్య వేత్తలనుకూడా నిర్లక్ష్యం చేసి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ పర్చరుపబడిందని ఆయన విమర్శించారు.

నాలాబజారు ప్రాథమిక పాఠశాల విస్తరణ

సికింద్రాబాదు, డిసెంబరు 17

స్థానిక వాలాబజారులోగల ప్రభుత్వ ప్రాథమిక బాలుర పాఠశాల విస్తరణ భవనానికి గత ఆదివారం వాడు శ్రీ పెంట్యాల ఆనందరావు ప్రారంభోత్సవం జరిపారు. బూరుగు చెట్టి బజారులోని ప్రముఖ వర్తకులు శ్రీ కె రాజేశ్వరరావు యీవిస్తరణ భవనాన్ని నిర్మించి ఇచ్చారు. ఈవిస్తరణ భవనంలో మూడుతరగతిగదులు, ప్రత్యేక మూత్రిశాల ఉన్నాయి.

హెడ్మాస్టర్ శ్రీ కె. అచ్యుత రామయ్య వందన సమర్పణచేశారు.

[ఎ.వి.]

రేడియో

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

శుక్రవారం, డిసెంబర్ 19

ఉ॥ 6-30 సుప్రభాత్ (భ), 6-35 వార్తాపరిమివివరణ, 6-40 భక్తిరంజని: 7-00 హైదరాబాద్ బి వలె 8-15 హిం-వా, 8-30 భజన్ (సూరదాస్, మీరా, కబీర్) (ఎం-బి), 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 హైద్రాబాద్ బి వలె, 1-00 స్త్రీ సంసార్ (హిందీ), 1 30 ఆర్-జి- హో నా వ ర్: దిలుబా. సుభాన్‌ఖాన్:తల్లా, 1-50 హైదరాబాద్ బి వలె, 2-10 ఉ-వా, 2-20 సారంగి: నిలయవిద్వాంసుడు, 2-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 హైద్రాబాద్ బి వలె 6-15 ఫిల్ వహీరాత్ నాటిక [ఉర్దూ]రచన: "ఆవారా" 6-45 గీత్, భజన్ [బి] 7-00 హైదరాబాద్ బి వలె, 7-15 గాంధీ చర్చ (ఉర్దూ), 7-30 హైద్రాబాద్ బి వలె, 9-15 ఉ-వా, 9-30 హైదరాబాద్ బి వలె, 9-50 ఆర్ జి హోనావర్:దిలుబా. సుభాన్‌ఖాన్: తల్లా, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాద్-బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె 7-00 తె-వా, 7-15 టి-వి- విశ్వనాథము, 7-40 గాంధీచర్చ- భజనావళి [విజయవాడ నుండి రిలే], 8-00 అం-వా, 8-15 హైద్రాబాద్ ఎ వలె. 8-45 ప్రసార సమాప్తి,

80.86మీ (9720 కిలోసై)

మ॥ 12-30 లలిత్ సంగీత్ (ఎ-బి), 1-00 టి-వి- విశ్వనాథం. 1-30 హైదరాబాద్ ఎ వలె. 1-50 తె-వా, 2-00 వీణ:నిలయ విద్వాంసుడు, 2-20 హైదరాబాద్ ఎ వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

60.14 మీ (4988 కిలోసై)

సా॥6-00 హైద్రాబాద్ ఎవలె 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము నీ లా టి రేవు-స్త్రీల కార్యక్రమము, ముచ్చటలు, జానపద గేయ శిక్షణ, శృంగాటకము, విద్యాపాటి, ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7-00 తె-వా, 7-15గ్రామస్థుల కార్యక్రమము రంగులరాట్నం పిల్లల కార్యక్రమము, 7-30 కర్ణాటక సంగీతము, 9-00 అం-వా, 9-15 వళ్ళవాక్కు వాటిక [విజయవాడ నుండి రిలే]. 9-30 లలిత సంగీతం: జోస్యుల శ్రీరామమూర్తి [విజయవాడ నుండి రిలే], 9-50 హైద్రాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

857.1 మీ (640 కిలోసై)

ఉ॥ 6-30శుభోదయం 'సందనార్' నుండి పాటలు, 6-35 ప్రసార విశేషాలు, 6-40 భక్తిరంజని: దేవీ స్తుతి [కాళిదాస], 7-00 తె-వా, 7-15 టి-వి-విశ్వనాథం(హైద్రాబాద్ నుండి రిలే), 7-40 గాంధీచర్చ – గాంధీజీ జీవితగాథలు,భజనావళి, 8-00అం-వా 8-15 హిం-వా, 8-30ప్రసారసమాప్తి

మ॥ 1-00 లలిత సంగీతం [బి], 1-30 రాజం పుష్పవనం [బి]. [1-40 హిం-వా, 1-50 తె వా, 2-00వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 3-00 ఉప్పలపాటిలక్ష్మీనారాయణ, 3 30 ఆకాశవాణి రికార్డులు, 3-45 క్లారినెట్:నిలయవిద్వాంసుడు, 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము. 7-30 జి-ఎన్-బాలసుబ్రహ్మణ్యం (మద్రాస్ నుండి రిలే), 9-00 అం-వా, 9-15 వళ్ళవాక్కు వాటిక రచన: కె.రామం, 9-30 లలితసంగీతం: జోస్యులశ్రీరామమూర్తి, 9-50 ఉప్పలపాటి లక్ష్మీనారాయణ. 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

బలిద్వీపంలో డా॥ ప్రసాద్ పర్యటన

డెన్పసార్ [బాలి], డిసెం 18

భారత రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ ప్రక్కన రామణీయకత వెల్లివిరిసే బలిద్వీపం సందర్శించడానికి నిన్న యిక్కడికి వచ్చారు. ఆయన ఇక్కడమూడురోజులుంటారు. ఇక్కడ ఒక కొండమీద రాష్ట్రపతి డా॥ప్రసాద్ నివాసార్థం ప్రత్యేకంగా ఒక భవనం కట్టారు. ఉకొ: దక్రిందనే ఉన్న ఒక దేవాలయాన్ని ఆయనసందర్శించారు.

అనంతరం వందమంది ఇండోనీషియా స్కూలుపిల్లలు రాష్ట్రపతిని సందర్శించారు. వీరికి మిఠాయి కొని ఇవ్వడానికై డా॥ ప్రసాద్ వెయ్యి ఇండోనీషియా రూపయ్యాలు [ఒక భారత దేశపు రూపాయి ఆరు ఇండోనీషియా రూపయ్యల విలువగలది] మంజూరుచేశారు. డా॥ ప్రసాదుతో పాటు ఇండోనీషియా అధ్యక్షుడు డా॥ సుకర్నో కూడా దేవాలయానికి వెళ్లి పూజల్లో పాల్గొన్నారు.

నిన్న సాయింత్రం డా॥ ప్రసాద్ బలిద్వీపవాసుల "వానరనృత్యం" తిలకించారు.

నేడాయన బలిద్వీపవాసుల సంప్రదాయక నృత్యాలనేకం సందర్శించారు. 25 గురు పురుషులు స్త్రీలు కలిసి దేవతల్ని ఆవాహనచేస్తూ జరిపిన "పెండెట్" నృత్యాన్ని ఆయన మెచ్చుకున్నారు తర్వాత కంచుకాలు లేకుండా వక్షోభాగానికి రంగుల ఆచ్ఛాదన వస్త్రాలు బిగించి కిరీటాలు పెట్టుకొని కొందరుయువతులునాట్యం చేశారు.

ఆపిమ్మట జీవిత నృత్యం–పుట్టుక, బాల్యం, పెరుగుట, వివాహం,మృతి-వీటిని చిత్రిస్తూ ప్రదర్శింపబడింది.

నేటిఉదయం బలిద్వీపంలోని భారతీయులు రాష్ట్రపతిని కలిసి ఇండోనీషియా ప్రభుత్వ చిహ్నమైన రజత గరుడ ప్రతిమను బహూకరించారు. డా॥ సుకర్నోకు వారు భారత ప్రభుత్వ చిహ్నమగు రజత అశోక స్తంభాన్ని బహూకరించారు.

రాష్ట్రపతి డా॥ ప్రసాద్ రేపు జకార్తాకు వెళ్ళి అక్కడనుండి 19 వ తేదీన ఢిల్లీకి ప్రయాణమౌతారు.

.....

శ్రీ హెచ్. వి. కామత్ పరాజయం

హోషంగాబాద్ ఉపఎన్నికలో

కాంగ్రెసు గెలుపు

భోపాల్, డిసెం 17

హోషంగాబాద్ నియోజక వర్గం నుండి జరిగిన ఉప ఎన్నికలో మధ్య ప్రదేశ్ ప్రజా సోషలిస్టు పార్టీ అభ్యర్థి శ్రీ హెచ్. వి. కామత్‌ను 6 వేలపైచిలుకుఓట్లమెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఆర్. ఎస్ కిల్లేదార్ ఓడించి లోకసభకు గెలుపొందారు.

రామరాజ్య పరిషత్తు–జనసంఘాల సంయుక్త బలంతో నిలుపబడిన మూడో స్వతంత్ర అభ్యర్థి శ్రీ సుందర్‌లాల్ శర్మకు 2198 ఓట్లు, కామత్‌కు 40318 ఓట్లు, కిల్లేదార్‌కు 45321 ఓట్లు వచ్చాయి

హైద్రాబాదు ప్రాంతీయ చేనేత కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి శ్రీ ఆర్. ఎస్. మహేంద్రకర్ రాజీనామాయిచ్చినందున వారిస్థానములో శ్రీ చెన్నజ్ఞానోభ ఎన్నికైనారు. వీరు యింతవరకు సికింద్రాబాదు మార్కెటింగ్ జోనల్ సెంటర్ చెయిర్మన్‌గా కేంద్రీ చేనేత సహకార సంఘ బోర్డు సభ్యులుగా సికింద్రాబాదు చే. స. సంఘమునకు కార్యదర్శిగా పనిచేస్తున్నారు.

నేడు సా॥ 5-0 గం॥ నుండి

మహత్తరమైన విడుదల.

చలనచిత్ర చరిత్రలో ఎన్నడూ తెరనలంకరించని అద్భుత చిత్రము.

ది టెన్ కమాండ్‌మెంట్స్

పంచరంగుల చిత్రము

PLAZA - ప్లాజా

Secunderabad, సికింద్రాబాద్.

ఫోన్: 6555.

ప్రతిరోజు 2 ఆటలు: 5-0 & 9-15 గం॥

ఆదివారము ఉ॥ 10-0 గం॥ ప్రత్యేక ఆట.

ప్రవేశరుసుము:- రు. 3/50 మరియు రు. 3/- లకు మాత్రము.

ప్రతి రోజు ఉ॥ 11-0 గం॥ నుండి 1-0 గం॥ వరకు అడ్వాన్సు బుకింగ్.

రు. 3/50, 3/-, 1/80 & న. పై. 90/-

నేటి రాత్రి నేటి రాత్రి

అమెరికా చిత్రాల వారి

* డివెస్టివ్ *

తా॥ ప్రదీప్‌కుమార్, మాలాసిన్హా, కె.ఎన్. సింగ్, దేశిఇరాని, ధుమల్, జానీవాకర్.

దర్శకత్వం: శక్తిసామంత్. సంగీతం: ముకుల్ రాయ్.

రాయల్ లిబర్టి మనోహర్

హైద్రాబాదు హైద్రాబాదు సికింద్రాబాదు

(Trupix) శ్రీ రామ్ పిక్చర్స్ విడుదల.

6 వ అద్భుత సంయుక్త వారము.

దుర్గా ఫిల్మ్స్ వారి

పతిభక్తి

(తెలుగు)

తా॥ సావిత్రి, శివాజీగణేశన్, జెమినిగణేశన్, తంగవేలు.

రాజేశ్వర్ - సికింద్రాబాద్.

రోజ్ టాకీస్ - కరీంనగర్.

(Trupix) నవయుగ విడుదల.

పసందైన 12 వ సంయుక్త వారము

సంగీతా వారి

ఇంటి గుట్టు

దిల్‌షాద్ - హైద్రాబాద్.

మార్కండేయ-వరంగల్. రాధాకృష్ణటాకీస్-మహబూబ్‌నగర్.

(Trupix) భ్రమియా విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

అనుపమ వారి

అత్తా ఒకింటి కోడలే!

రీగల్ ఖైర్తాబాద్.

(Cima) పూర్ణ రిలీజ్.

నేడు సా॥ 3-0 గం॥ ప్రత్యేక మ్యాటినీ.

* శకుంతల *

(హిందీ)

నటులు: జయశ్రీ, చంద్రమోహన్.

కమల్ టాకీస్

హైద్రాబాద్.

(తగ్గింపు రేట్లపై)

2 వ మహత్తర వారము

విజయ ప్రొడక్షన్స్

* మాయాబజార్ *

(తెలుగు)

తా॥ సావిత్రి, ఎన్. టి. రామారావు, నాగేశ్వరరావు, గుమ్మడి, ఎస్. వి. రంగారావు, రేలంగి, సంధ్య, సూర్యకాంతం, రమణారెడ్డి, మరియు ఆర్. నాగేశ్వరరావు.

సాగర్- హైద్రాబాద్.

(Trupix) విజయ విడుదల.

కిర్లోస్కర్

(1888 లో స్థాపించబడినది.)

ఇనుప నాగళ్లు

మంచి పండలు పండాలంటే భూమికి పంటకాలమైన సాగుబడికావాలి. మంచి సాగుబడి సరియైన పనిముట్లపై ఆధారపడి వుంటుంది. ఈ యోచనతో రైతుకు కిర్లోస్కర్ నాగళ్లనే కోరుకుంటాడు. ఎందుకంటే అవి గట్టిగా వుండి ఇతర అడ్డంకులు కలుగజేయకుండా ఎల్లకాలం మన్నుతాయి. మూడు తరాలుగా రైతుకు వీనికి ఉపయోగించుచున్న విధమే వీనికి దాదాపుగా ఏపారను. నేం గుడానికి సరిపోవు విధంగా నాగలిని ఎన్నుకోంది.



కిర్లోస్కర్ బ్రదర్స్ లి., కిర్లోస్కర్‌వాడి (సౌత్ మరాఠా)

ఆంధ్ర ప్రదేశ్ రాజధాని నగరములో సేల్స్‌డిపో ఆఫీసు:

మెసర్స్: కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్.

4-5, దుర్గాభవన్, 111. రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్

ప్రకటన నెం. 27.

ఆంధ్రప్రదేశ్ మినిస్టీరియల్ సర్వీసు, ఆంధ్రప్రదేశ్ జూడికల్ మినిస్టీరియల్ సర్వీస్ మరియు ఆంధ్రప్రదేశ్ సెక్రెటేరియట్ సర్వీసులో సెంట్రల్ బ్రాంచీలలోని పదవులలో నియామకము.

దిగువ పదవులకు నేరుగా రిక్రూట్ మెంట్ కొఱకు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ చే 1959 లో జరుపబడు ఎస్. ఎస్. ఎల్. సి. స్టాండర్డు పోటీపరీక్షలలో ప్రవేశమునకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

(I) ఆంధ్రప్రదేశ్ మినిస్టీరియల్ సర్వీస్ మరియు ఆంధ్రప్రదేశ్ జూడికల్ మినిస్టీరియల్ సర్వీస్‌లలో లోవర్ డివిజన్ క్లర్కులు.
(ఎ) సెక్యూరిటీ చెల్లించవలసినవి మరియు.
(బి) సెక్యూరిటీ చెల్లించనవసరము లేనివి.

(II) ఆంధ్రప్రదేశ్ సెక్రెటేరియట్ సర్వీస్ యొక్క సెంట్రల్ బ్రాంచీలలో లోవర్ డివిజన్ క్లర్కులు.

(III) ఆంధ్రప్రదేశ్ సెక్రెటేరియట్ సర్వీస్, ఆంధ్రప్రదేశ్ మినిస్టీరియల్ సర్వీస్ మరియు ఆంధ్రప్రదేశ్ జూడికల్ మినిస్టీరియల్ సర్వీస్‌లలో టైపిస్టులు మరియు స్టెనోటైపిస్టులు, స్త్రీలుకూడా అర్హులే.

వయస్సు:- ముల్కీ సర్టిఫికెట్ పొందనియెడల 1-7-1958 కి 26 సంవత్సరములలోపు వుండవలెను.

ముల్కీసర్టిఫికెట్ పొందినయెడల 1-7-1958 కి 30 సంవత్సరములలోపు వుండవలెను.

నిమ్నతరగతులు, కొండజాతులు, వెనుకబడిన తరగతులకు లేక ఏజన్సీ ప్రాంతములలో ఆదిమనివాసిజాతుల అభ్యర్థుల విషయములో పైన పేర్కొనబడిన వయస్సుపరిమితి వరుసగా 5 సంవత్సరములు సడలింపబడును.

విద్యాయోగ్యతలు:- కాలేజికోర్సుకు అర్హతగలిగి ఎస్. ఎస్. ఎల్. సి. ప్యాసయి యుండవలెను. హెచ్. ఎస్. సి, హెచ్. ఎస్. ఎల్. సి లేక మెట్రిక్యులేషను లేక కనీసమైన మామూలు విద్యాయోగ్యతలు లేక పదయిన సమానమైన యోగ్యత. తాత్కాలిక ప్రభుత్వోద్యోగులు, వారిసర్వీస్ అభ్యర్థులు (ఐ. ఎస్. ఎ. వ్యక్తులతోసహా) పూర్వపు బర్మా ప్రభుత్వోద్యోగులు రక్షణశాఖనుండి విరమించబడిన సివిలియన్ వ్యక్తులు సివిల్ సప్లయీస్ శాఖనుండి తీసివేయబడినవారు లేక పనిచేయుచున్నవారు, భారత ప్రభుత్వపు రేషనింగ్ మరియు సప్లయి డిపార్టుమెంటునుండి తీసివేయబడిన వ్యక్తుల వయసువిషయములో కొంత రియాయతి వుంటుంది. పాకిస్తాన్ నుండి వలస వచ్చినవారు మరియు ఆర్మి, నావి, ఎయిర్ ఫోర్స్‌ల నుండి తీసివేయబడిన వ్యక్తుల వయసు, విద్యాయోగ్యతల విషయములో కొంత రియాయితి యివ్వబడును. పూర్వపు హైదరాబాద్ ప్రభుత్వము నుండి తొలగించబడినవారు (పూర్వపు హైదరాబాద్ ఆర్మినుండి తీసివేయబడినట్టి వ్యక్తులతో సహా) విద్యాయోగ్యతలు కలిగియుండేయెడల దరఖాస్తులు పంపవచ్చును. అట్టివారికి వయసువిషయములో కొంత రియాయతి ఇవ్వబడును.

ప్రభుత్వముచే అంగీకరింపబడి ఎకానమి కమిటియొక్క సిఫారసుల అమలుజరుపుటవల్ల తీసివేయబడిన తాత్కాలిక ప్రభుత్వోద్యోగులు లేక తీసివేయబడనున్నవారు లేక తీసివేయబడగలమని తలంచినట్టివారు మరియు కమీషన్ చే ఎన్నికయియున్నట్టి అభ్యర్థులకు కొంత వయసు పరిమితి సడలించబడును.

జ్రాయోషను, లేక ట్రాన్స్‌ఫర్ లేక ఖాయములేక ఎక్కువవేతనమునకు కొఱకు యోగ్యతప్రకారముగలట్టి సబార్డినేట్ సర్వీసు అభ్యర్థులు కూడా ఈ పరీక్షకు హాజరుకావచ్చును (అట్టి వారి విషయములో ఎస్. ఎస్. ఎల్. సి స్టాండర్డు యొక్క సాధారణవిద్యాపరీక్ష ఏర్పాటుచేయబడును.)

దరఖాస్తులు 1959 జనవరి 17 తేది శనివారములోపు కమీషన్ కార్యాలయమునకు అందునట్లు పంపవలెను.

పూర్తివివరములు మరియు దరఖాస్తుఫారములను, పదవి యొక్క పేరు తెలుపుచూ వ్రాతపూర్వకముగా కోరుచూ దానివెంట సరిపోయిన స్టాంపులు మరియు అడ్రసుకవరు పంపేయెడల సెక్రెటరి, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ హైదరాబాద్ (దక్కన్) నుండి పొందవచ్చును. కవరు జతపరచకుండా కోరినట్టి దరఖాస్తులు పరిశీలింపబడవు.

నోటు:- స్వంత అడ్రసుగలకవరు 9" పొడవునై జులోపుండి, 15 న.పై. విలువగల స్టాంపుకలిగి యుండవలెను.

సెంట్రల్ రైల్వే

టెండరు నోటీసు

దిగువచూపబడిన పనికిగాను పూర్వము నిర్ణయించబడిన టెండర్ల ఆఖరు తేది: 16-12-1958 ని 27-12-1958 వరకు పొడిగించనైనది కావున ఇప్పుడు టెండర్లు 27-12-1958 మధ్యాహ్నం 13-0 గం॥ వరకు అంగీకరించి, అదేరోజు మధ్యాహ్నం 13-30 గం॥ లకు తెరువబడును.

"సికిందరాబాద్- ట్రాఫిక్ అకౌంట్స్ ఆఫీసు మరియు ట్రాఫిక్ అకౌంట్స్ స్టాఫ్ క్వార్టర్ల నిర్మాణము"

ప్రకటన

కోఆపరేటివు సెంట్రల్ బ్యాంక్ భువనగిరికి ఒక సూపర్వైజరు ఒక L.D.C. కావలెను.

వేతనములు నెల 1 కి సూపర్వైజరు 54 to 81+FDA Rs. 10+కరువుభత్యం Rs. 30/-
L. D. C:- 45 3/1 60, 190+కరువుభత్యం 22+6.

కనీస యోగ్యతలు:- (1) H.S.L.C లేక కాలేజి ప్రవేశమునకు సరిపోవుపరీక్షలలో ఉత్తీర్ణులై వుండవలెను.

(2) కోఆపరేటివు టైపునింగుఅయి పరీక్షలలో ఉత్తీర్ణులై యుండవలెను.

(3) ఉద్యోగములో ప్రవేశించునప్పటికి 30 సంవత్సరములు వయస్సు మించకుండా వుండవలెను.

4. సూపర్వైజరుకొరకు రు. 500/- L.D.C. కొరకు రు. 250/- అస్తి లేక నగదు హామీ యివ్వవలెను.

పై ఉద్యోగములు తాత్కాలికపువిగా పరిగణింపబడును. దరఖాస్తులు 24 డిసెంబరు 1958 లోగా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ కార్యదర్శి పేర చేరవలయును. మరియు 28 డిసెంబర్ 1958 పగలు 1 గంటకు దరఖాస్తుదారులు తమ స్వంతఖర్చులతో భువనగిరి కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకుకు యింటర్వ్యూకొరకు తమ తమ యోగ్యతాపత్రములతో హాజరుకావలెనని విజ్ఞప్తి.

ఇట్లు
కె. పురుషోత్తమరెడ్డి,
కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్, భువనగిరి,
గౌ॥ కార్యదర్శి.

రేపు సా॥ 3-30 నుండి గొప్ప విడుదల.

పక్షిరాజా వారి * ఆజాద్ *

తా॥ దిలీప్‌కుమార్, మీనాకుమారి, ప్రాణ్, అచలసహదేవ్, ఓంప్రకాష్.

మినర్వా- సికిందరాబాద్,

రేపు 3 ఆటలు; 3-30, 6-30 మరియు 9-30 గం॥

నేటిరాత్రి "బాలనాగమ్మ"

(Cima)

రెండో ప్రణాళికలో గుంటూరు ఛానెల్ స్కీముకు కేంద్రం నిరాకరణ

---అసెంబ్లీలో మంత్రివెల్లడి

హైదరాబాద్, డిసెంబరు 17

గుంటూరు ఛానెల్ స్కీమును ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చడానికి కేంద్రప్రభుత్వం అంగీకరించలేదని నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సందర్భంగా ఇరిగేషన్ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు చెప్పారు.

ఈస్కీముక్రింద 60 లక్షలు ఖర్చవుతుంది. దీనివల్ల అదనంగా 24 వేల ఎకరాలకు నీరు లభించడమేగాక ప్రస్తుతం గుంటూరు-బాపట్లతాలూకాల్లోని 26400 ఎకరాలకు సమృద్ధిగానీరు ఉంటుంది.

అసెంబ్లీ 74 వ నిబంధనప్రకారం శ్రీప్రగడ కోటయ్య తెచ్చిన ప్రతిపాదనకు జవాబిస్తూ శ్రీ జె-వి. నాగార్జున సాగర్ ప్రాజెక్టు కంట్రోలుబోర్డు వారు గుంటూరు ఛానెల్ స్కీమును పరిశీలించి ప్రాజెక్టుక్రింద చేర్చవలసిందిగా కేంద్రానికి సూచించారనీ 2 కోట్లకు అంచనా తయారుచేయబడి బోర్డువద్దనే ఉందనీ వివరించారు.

75 మంది విద్యార్థులుకూడాలేని హైస్కూళ్లు

నెల్లూరు జిల్లాలో ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్షా కేంద్రాలులేని హైస్కూళ్లు 25 వరకూ ఉన్నాయనీ మామూలుగా 75 మంది బాలురుగాని 35 మందిబాలికలుగాని పరీక్షకు కూర్చుంటేనేపరీక్షా కేంద్రం ఏర్పాటవుతుందనీ శ్రీ జి.ఎల్ల మందారెడ్డికి విద్యామంత్రి శ్రీ ఎస్. వి.పి. పట్టాభి రామారావు తెలియజేశారు. దర్శిలో 5 హైస్కూళ్ళుండగా కూడా పరీక్షాకేంద్రం లేదనీ పరీక్షలు నడిపే చోటు ఉండడంకూడా కేంద్రం ఏర్పాటుకు ఒక అర్హతఅనీ శ్రీ కాశిరెడ్డి ప్రశ్నకాయన్నజవాబిచ్చారు-

ఈసందర్భంలో మంత్రి శ్రీపట్టాభి రామారావు దర్శిలోకూడా పరీక్షా కేంద్రం ఏర్పాటైతే గుడివాడలోవలెనే స్పీకర్ల ద్వారా జవాబులు ప్రసారంచేయబడుతుండేవేనని రిమార్కుచేసినందుకు శ్రీ కాశిరెడ్డి ప్రతిపక్షనాయకుడు శ్రీ సుందరయ్య అభ్యంతరం చెప్పారు. దానిపై స్పీకర్ శ్రీ కాళేశ్వరరావు ప్రశ్నకు నేరుగా జవాబుఇవ్వాలనీ సిద్ధాంతాలూ అవీ-ఇవీ మాట్లాడరాదనీ మంత్రిని మందలించారు.

అక్రమంగా ప్రభుత్వ భూమి ఆక్రమణ

నెల్లూరు జిల్లాలోని దాంపూర్ గ్రామంలో గ్రామ మున్సబు 1.75 సెంట్ల ప్రభుత్వభూమిని అనధికారంగా అక్రమించిన విషయం నేడు శాసనసభలో ఎస్- వేమయ్య ప్రస్తావించారు- ఆ భూమిని దున్నడానికి తాసిల్దార్ అనుమతి నిచ్చారట.

దీనికి రివెన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావు జవాబిస్తూ అసలీ ఆక్రమణ బోదంతం అంతా సంవత్సరాలక్రిందటిదనీ ఇప్పుడా మున్సబుకు 9 ఎకరాల మాగాణి, 4 ఎకరాల మెట్ట భూమి ఉందనీ అన్నారు-

అయితే గ్రామాధికారులు అనధికారికంగా భూములను ఆక్రమిస్తే ప్రభుత్వ నిబంధనల్ప్రకారం ఏమీ చర్య తీసుకోలేరా అని శ్రీ ఆర్-ఎల్-ఎస్-దొర ప్రశ్నించారు- దానికి జవాబిస్తూ మంత్రి అలాంటి నిబంధన లేమీ లేవన్నారు!

తాసిల్దార్ ఉత్తర్వు రద్దు చేసి భూమిని ఎందుకు స్వాధీనం చేసుకోరాదని మరొకరు ప్రశ్నింపగా తగిన విచారణ జరుపకుండా అలా చేసేవీలులేదన్నారు.

—...

భారత రోడ్ కాంగ్రెసు సమావేశాలు

జనవరి 6 నుండి 13 వరకూ

హైదరాబాద్, డిసెం 17

భారత రోడ్ కాంగ్రెసు 23వ వార్షిక సమావేశం 1959 జనవరి ఆరు నుండి పదమూడు వరకూ హైదరాబాదులో జరుగుతుంది- దేశమంతటి నుండి ప్రతినిధులువచ్చి భవిష్యత్ అభివృద్ధికై రోడ్డుసమస్యలు, పథకాల్ని చర్చిస్తారు.

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ జనవరి 7వతేది ఉదయం 11 గంటలకు జూబిలీహాలులో సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తారు-

ఇండియన్ రోడ్ కాంగ్రెసు సాంకేతిక ప్రదర్శనానికి జనవరి 7వ తేది సాయంత్రం 5-15 గంటలకు కమ్యూనికేషన్‌లమంత్రి శ్రీ మందుముల నరసింగరావు ప్రారంభోత్సవం చేస్తారు- ఈ ప్రదర్శనం అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనంలో యేర్పాటుచేయబడుతుంది.

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు

[1వ పేజీ తరువాయి]

ఆంధ్రప్రదేశ్‌లోని 135 గ్రామాలను 1958-59 గ్రామీణగృహ నిర్మాణ పథకంలోచేర్చి కేంద్రం రు. 11 లక్షలు మంజూరు చేసిందని తెలిపారు-

గ్రామ దానాలు

శ్రీ మహేంద్రనాథ్ ప్రశ్నకు జవాబుగా రివెన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావు సర్వోదయ కార్యాలయము (హైదరాబాదు) వారందచేసిన సమాచారం ప్రకారం 461 గ్రామదానాలుజరిగాయనీ ముందుగా వీటికి సమాంతరభూవృద్ధి బ్లాకుల్ని ఏర్పాటు చేయాలని రాష్ట్రప్రభుత్వం భావిస్తున్నదనీ చెప్పారు. ఎస్టేట్ల రద్దు చట్టంక్రిందికి వచ్చి వివాదగ్రస్తంగా ఉన్న గ్రామదాన గ్రామాలుంటే వాటిని ప్రభుత్వం గుర్తించదని ఆయన అన్నారు.

శ్రీ చిన్నప్ప ప్రశ్న కాయన 4886 మంది భూదాతలు తమ పత్రాలను ప్రభుత్వానికి ఇచ్చారనీ వీటిక్రింది భూములు 79569 ఎకరాలనీ వివరించారు. వీటిలో దాదాపు 90 శాతం భూములు నీటిసౌకర్యంలేనివో ఇతర సౌకర్యాలు లేనివో అయి ఉన్నాయని కూడా ఆయన చెప్పారు.

తమ్మిలేరు రిజర్వాయర్

శ్రీ అప్పారావు ప్రశ్నకు జవాబుగా ఇరిగేషన్ మంత్రి శ్రీ జె. వి. పశ్చిమ గోదావరి జిల్లా తమ్మిలేరుకు ఒక రిజర్వాయర్ నిర్మాణ ప్రతిపాదన ప్రభుత్వాలోచనలో ఉన్నదనీ కేంద్రం దాన్ని ఆమోదించాలనీ చెప్పారు.

ఖమ్మం టూకా

ఖమ్మం టూకా డబ్బు ఏమీ ప్రవాహచేయబడలేదని సహకారశాఖా మంత్రి శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ ప్రశ్నకు జవాబిచ్చారు. ములుగు తాలూకాలోని కోటా ఛానెల్ నిర్మాణానికై ఇచ్చిన ధనం వేరే పనులకు వినియోగించబడిందనీ టూకా సెక్రెటరీపైన ఆఛానెల్ పనికి బాధ్యుడైన డైరెక్టరుపైన, ఇతర 8 గురు కార్యవర్గసభ్యులపైన తీర్పు లివ్వబడ్డాయనీ బాకీలు వసూలు చేయడానికి ఆ బాకీదార్లకు ఋణాలిప్పించిన కమిటీ సభ్యులమీద సర్ ఛార్జి నోటీసులైనా ఇవ్వవలసినదని సలహా ఇవ్వబడిందనీ సహకారమంత్రి వివరించారు. ఇప్పుడు ఖమ్మం టూకా ఖమ్మం అసిస్టెంటు రిజిస్ట్రారు పర్యవేక్షణలో సహకారశాఖ సీనియర్ ఇన్‌స్పెక్టర్ నిర్వహణలో పనిచేస్తున్నది.

—...

పంచాయతీ సమితులకు పాఠశాలల మార్పిడి

శాసనమండలిలో ఉపాధ్యాయ ప్రతినిధుల విమర్శ

మహబూబ్‌నగరం, డిసెం 17

డిసెంబర్ 14వ తేదీన యిక్కడ జరిగిన జిల్లాఉపాధ్యాయుల సమావేశంలో పాఠశాలల పరిపాలననుపంచాయతీ కమిటీలకు అప్పగించాలనే ప్రతిపాదనపై శాసనమండలి సభ్యులు కొందరు తమ ఆందోళనను ప్రకటించారు.

జిల్లా ఉపాధ్యాయసంఘ సమావేశానికి శ్రీ కె. రామచంద్రారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. శ్రీ వి. పి. రాఘవాచారి అధ్యక్షత వహించారు జిల్లాశాఖ అధ్యక్షుడు శ్రీ వి. వెంకటరత్నం అతిథులకు స్వాగతమిచ్చారు.

శ్రీ కాళోజి నారాయణరావు, (ఎం-ఎల్-సి) తన ప్రసంగంలో తమ భవిష్యత్తును పంచాయతీ సమితులకు అప్పగిస్తే ఉపాధ్యాయులపరిస్థితిఅధ్వాన్నంగా తయారవుతుందన్నారు. అట్టి మార్పులో ఉపాధ్యాయులకు తగు రక్షణ లుండాలని ఆయనన్నారు.

శ్రీ శ్రీరామమూర్తి తమ పరిస్థితిని బాగుపర్చుకోడానికి ఆంధ్ర తెలంగాణ ఉపాధ్యాయులు కలసి పనిచేయాలన్నారు.

శ్రీ ఎస్. రామకృష్ణయ్య విద్యామంత్రి సానుభూతికరమైన వైఖరిని కలిగి ఉండకపోవడమే ఉపాధ్యాయులలో అసంతృప్తి వ్యాపించడానికి కారణమన్నారు. ఉపాధ్యాయులు తమ కాళ్ళపై తాము నిలబడగలిగి ఉండాలన్నారు.

శ్రీ కె. మనోహరరావు (ఎం-ఎల్-సి) ప్రసంగిస్తూ బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లు ఉపాధ్యాయులపట్ల అభ్యంతరకరంగా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. పాఠశాలల నిర్వహణనువిద్యాశాఖయే కొనసాగించాలని ఆయన సూచించారు.

వంశధార ప్రాజెక్టుకు స్థల నిర్ణయం

ఇంకా జరగలేదని శ్రీ జె. వి. నర్సింగరావు వివరణ

హైదరాబాద్, డిసెం 17

ఇరిగేషన్ మంత్రి శ్రీ జె వి. నరసింగరావు నిన్న ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో శ్రీపి.వి. రమణ(కమ్యూ) ప్రశ్నకు జవాబిస్తూ శ్రీకాకుళంజిల్లాలో వంశధార ప్రాజెక్టు నిర్మాణానికి యింకా స్థల నిర్ణయం జరగలేదన్నారు.

గొట్లావద్ద డానునిర్మిస్తే ఒరిస్సాకు చెందిన చాల భాగం మునిగిపోతుందిగనుక అక్కడ కూడదని ఒరిస్సా ప్రభుత్వం చెప్పినట్లు మంత్రి వివరించారు. అందువలన ఆ ప్రాజక్టుకు యితర స్థలాలను కేంద్ర జల విద్యుచ్ఛక్తి కమీషన్ పరిశీలిస్తున్నది.

శ్రీ డి. వి. సుబ్బశాస్త్రి (స్వ) అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ ఆంధ్రప్రదేశ్‌కు ఎలక్ట్రిసిటీ బోర్డు 1959 ఏప్రిల్ 1న ఏర్పాటుచేయబడుతుందని మంత్రి అన్నారు.

విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు శ్రీ సింగరాజు రామకృష్ణయ్య (స్వ) ప్రశ్నకు జవాబిస్తూ సెకండరీ పాఠశాలలకు శనివారాలలో కూడ పూర్తి సెలవు యివ్వాలని శాసనమండలి సభ్యులు ఐదుగురు చేసినసూచనను ప్రభుత్వం తోసివేసిందని అన్నారు.

శ్రీ పట్టాభిరామారావు అదే సభ్యుడు అడిగిన మరో ప్రశ్నకు జవాబిస్తూ అనంతపురం జిల్లాలో ఎయిడెడ్ ఎలిమెంటరీ పాఠశాలల్ని స్వాధీనం చేసుకోడానికి ప్రభుత్వం ఆగస్టులోనే ఉత్తర్వుల్ని జారీచేసిందనీ, ఆపని చురుగ్గా సాగుతున్నదనీ అన్నారు, మొత్తం 227 పాఠశాలలున్నవి. సమర్థవంతంగా నిర్వహించబడుతున్న పాఠశాలలు మినహా యివన్నీ స్వాధీనపర్చుకోబడుతాయి.

—...

సంగారెడ్డిలో ఆటలపోటీలు

మెదక్, డిసెం 17

వార్షిక అంతర పాఠశాల ఆటల పోటీలు జిల్లా ఉపాధ్యాయ మహాసభలు డిసెంబరు 18నుండి 29 వరకూ సంగారెడ్డిలో జరుగును- కలక్టరు శ్రీ ఎన్- కె-సేటు ప్రారంభోత్సవం చేస్తారు- హోంమంత్రి శ్రీ కొండావెంకటరంగారెడ్డి అధ్యక్షతవహించి బహుమతిప్రదానం గావిస్తారు-

.....

గుబ్బా బుచ్చయ్యగారి వెంకటేశం కమీషన్ ఏజంటు

టెలిఫోన్ నెం. 4941

హైదరాబాదు, డిసెంబర్ 16

120 రేర్లు పల్లా ఒక్కంటికి

వొడ్డు బియ్యం	50-0-0	52-8-0
నెంబర్లు కొ॥	53-8-0	54-0-0
సాంబర్లు కొ॥	54-0-0	56-0-0
సాంబర్లు పా॥	65-0-0	70-0-0
మూకలు	34-0-0	42-0-0
వరంగల్ సాంబా	68-0-0	78-0-0
కందులుపెద్దవి కొ॥		65-1-0
కందులుచిన్నవి కొ॥	59-0-0	60-0-0
మినుములు	50-0-0	51-13-0
సెనగలు	55-0-0	60-0-0
బెల్లం	37-0-0	43-0-0
పెసర్లు కొ॥	58-0-0	68-0-0
తెల్లజొన్నలు	40-8-0	41-8-0
పచ్చజొన్నలు	34-0-0	35-0-0
మిరపకాయలు	90-0-0	200-0-0
పసుపు	56-0-0	60-0-0
వుల్లిగడ్డ కొ॥	15-0-0	22-8-0
చింతపండు కొ॥	66-8-0	76-8-0
తెల్లనువ్వులు	100-0-0	105-0-0
బోధన్ శక్కర (పం॥ 1 కి)		106-8-0
పెద్దకందిపప్పు	98-0-0	100-0-0
చిన్నకందిపప్పు	85-0-0	88-0-0
సెనగపప్పు	74-0-0	76-0-0
పెసరపప్పు	85-0-0	90-0-0
మినుపపప్పు	68-0-0	70-0-0
లంకపిండి	72-0-0	74-0-0
ఆముదాలు	58-0-0	59-0-0
ఇలాతికాయచిన్నది		56-0-0
యెర్రనువ్వులు		90-0-0
యెర్ర బొబ్బర్లు		51-0-0

12 శేర్ల మణుగు

అల్లం	3-4-0	4-0-0
యెల్లిగడ్డ	12-0-0	14-0-0
పల్కునూనె		15-8-0
ఆలుగడ్డలు		7-0-0

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు వ్రాయించితిమి గిట్టిన సరుకులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం.

సిద్దంబర్ బజార్, ఫోన్. నెం- 48

హైదరాబాదు, డిసెంబర్ 16

బంగారం	112-12-0
ఆర్నోక్ పీపులు	113-0-0
సవరసు	73-0-0
వెండి తు.100	102-0-0
చిల్లర తు 1కి	1-15-0

ధాన్యవ్యాపారానికై ప్రభుత్వ సేకరణ విధానం

న్యూఢిల్లీ, డిసెం 17

ఆహారధాన్యాల టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం నిర్వహించేందుకు అవసరమయిన ధాన్యసేకరణ దేశంలోని మిగులు ప్రాంతాల్లో మాత్రమే జరుపబడుతుందని అధికార వర్గాలు సూచిస్తున్నాయి.

యుద్ధకాలంలో అనుసరించిన ధాన్యసేకరణ పద్ధతికి ఇప్పటిపద్ధతికి తేడా ఉంటుందనీ అప్పుడు ప్రతి భూస్వామీ తనకు సరిపోగా మిగిలే ధాన్యమంతా ప్రభుత్వానికి అందజేయాల్సి ఉండేదిగానీ యీమారు వ్యక్తిగతంగా భూస్వాముల నుండి ధాన్యసేకరణ జరుగదనీ తెలుస్తున్నది.

దేశంలో ఎక్కడా రేషనింగు ప్రవేశపెట్టే ఉద్దేశంకూడాలేదు కాని అవసరమయినచోట్ల సరసధరల దుకాణాలను ప్రభుత్వం ఏర్పరచ గలదట.

—...

మహిళలచే హిమాలయ శిఖరారోహణ

ఖాట్మాండ్, డిసెం 17

వచ్చేయేడాది హిమాలయాల్లోని 28887 అడుగుల ఎత్తుగల చోటుయు శిఖరాన్ని ఎక్కడానికి అనుమతింపబడిన అంతర్జాతీయ మహిళా పర్వతారోహకుల జట్టులో ఎవరెస్టు విజేత టెన్జింగ్‌నోర్కే కూతుళ్లు పెంపెం, నీమాలుఉంటారు. ఈ జట్టులో మొత్తం 12గురు మహిళలుంటారని తెలుస్తున్నది. ప్రెంచిమహిళ క్లాడీకోగన్ ఈ దళానికి నాయకత్వం వహిస్తుంది.

చీరెలదొంగ అరెస్టు

ఆళ్ళగడ్డ, డిసెంబరు 17

గత మూడు, నాలుగు మాసాల నుండి మోసంతో దొంగతనంచేస్తున్న ఒక "ఇంటిదొంగ" ను చాగలమర్రి పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీసుందరం 110 సెక్షను క్రింద అరెస్టుచేశారు. ఇంటిదొంగ పద్మాకర్ అను కుర్రవాడు డాక్టరు యం. జె శ్యాముల్ పేరిట వర్తకుల దగ్గర మోసగించి చీరెలు, తదితర వస్తువులు తీసుకొని అమ్మి జీవించేవాడుగా చలామణి అవుతుండేవాడు. అలాగే చాగలమర్రిలో 5 చీరెలను దొంగిలించగా స్థానిక ఆసుపత్రి డాక్టరుశివనంరాజు కూడా దొంగచీరెను కొన్నారు. ఈనిందితుడు స్కూల్ ఫైనల్ తప్పిపోయినాడు. చాలా దొంగతనాలు చేసినాడట. [ఓ.వి.]

రివిన్యూ శాఖామాత్యులు

శ్రీ కళా వెంకట్రావు డిసెంబరు 21 వ తేదీ రాత్రి బైలుదేరి నెల్లూరు, ఆత్మకూరు తాలూకా, తదితర ప్రాంతాల పర్యటనకు వెళ్తారు. తెనాలి, గుంటూరు, బందరు, విజయవాడ ప్రాంతాలు కూడా సందర్శించి, తిరిగి వారు జనవరి 2 వ తేదీ ఉదయం హైదరాబాద్ వస్తారు.

కావలెను

ఇంగ్లీషు, తెలుగు, హిందుస్థానీ తెలిసిన చురుకైన, అందమైన యువతులు హైదరాబాదులోజరుగనున్న అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనములో మా స్టాలుయందు పనిచేయుటకుకావలెను. అర్హతలుగల అభ్యర్థినులకు యుక్తమైన వేతనము ఇవ్వబడును. సా॥ 2-00 గం॥ నుండి 5-00 గంటలలోపు స్వయముగా సంప్రదించండి

హైదరాబాద్ కెమికల్ అండ్ ఫార్మస్యూటికల్ వర్క్స్ లిమిటెడ్,
ముషీరాబాద్,
హైదరాబాద్ (ఆ-ప్ర)

రేపు 2-30 నుండి ప్రారంభము

పురజనుల కోరికపై వెండితెర నలంకరించుచున్నది.

ప్రేమసుందరి

(తమిళము, తెలుగు కామెంటరీతో)

తా: పద్మిని, జెమినీగణేశన్, రాజసులోచన, ఎన్. ఎస్. కృష్ణన్, టి. ఎ. మధురం మరియు నాగయ్య.

రాజేశ్వర్ సికిందరాబాద్.

(TruPix)

నేటి రాత్రి నేటి రాత్రి

ప్రేమగండం ప్రతి వారికి తప్పదు. మీకు వర్తిస్తే పెళ్ళినాటి ప్రమాణాలు చూడండి!

నట వర్గము:- నాగేశ్వరరావు, జమున, రంగారావు, రాజసులోచన, ఆర్. నాగేశ్వరరావు, రమణారెడ్డి.

దీపక్ మహల్ హైదరాబాద్. ప్యారడైజ్ సికిందరాబాద్.

రాజరాజేశ్వరి - వరంగల్.

నేడు 2 ఆటలు మాత్రమే: 6-00, 9-30 గం॥

ప్రతిరోజు 3ఆటలు 2-15, 6-00, 9-30 గంటలకు.

నవయుగ రిలీజ్.

(Cima)

Editedr Pintedand Published by N.Naotham Reddy M. A. for the Golkonda Publication Ltd the Golkonda Press Hyderabad (A.P.)